# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

RNI - TELTEL/2023/87644


**నీలగిరి నిత్యపద్యం**

ఆటవెలది (దత్తపది)

(శి)వ-శివయని జనులు శివక్షేత్రములలోన
భక్తి పర(వ)శమున భవుని భజన
ధాత్రియంతగూడ (రా)త్రిజాగరణమున
బిల్వ,ప(త్రి)తోడ కొల్వ వచ్చె

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి


**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.




సంచిక : 199 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | మంగళవారం | 28-10-2025 | పేజీలు 8 | వెల: రూ. 5.00


# దేశం పరువు తీశారు

## వీధి కుక్కల కేసులో రాష్ట్రాలపై సుప్రీంకోర్టు ఆగ్రహం



- న్యాయస్థానం ఉత్తరువులపై కనీసం చలనం లేదా.?
- రెండు నెలలు టైం ఇచ్చిన అఫిడవిట్లు ఎందుకు దాఖలు చేయలే
- నవంబర్ మూడున వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలని సిఎస్ లకు నోటీసులు
- ప్రజా భద్రత నిర్లక్ష్యం మాములు విషయం కాదంటు తీవ్ర వ్యాఖ్యలు





**న్యూఢిల్లీ: అక్టోబర్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
దేశవ్యాప్తంగా పెరిగిపోతున్న వీధి కుక్కల బెడద మరియు ఈ సమస్య పరిష్కారం కోసం తమ ఆదేశాలను అమలు చేయడంలో రాష్ట్రాల ఉదాసీనతపై భారత సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ అంశంపై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు చేసిన సంచలన వ్యాఖ్యలు రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరికి అద్దం పడుతున్నాయి. వీధి కుక్కల దాడుల కారణంగా దేశ ప్రతిష్ట అంతర్జాతీయ స్థాయిలో దెబ్బతింటోందని ధర్మాసనం వ్యాఖ్యానించింది.


**తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన ధర్మాసనం:**
సోమవారం నాడు వీధి కుక్కల అంశంపై జస్టిస్ విక్రమ్ నాథ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. -మిగతా 2 లో



## సుప్రీంకోర్టు తదుపరి సీజేఐ గా జస్టిస్ సూర్యకాంత్

- కేంద్రానికి సిఫార్సు చేసిన ప్రస్తుత సీజేఐ గవాయ్

**న్యూఢిల్లీ**
సుప్రీంకోర్టు కొత్త ప్రధాన నాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ నియామకం కానున్నారు. ఆయన పేరును సీజేఐ భూషణ్ రామకృష్ణ గవాయ్ కేంద్రానికి సిఫారసు చేశారు. జస్టిస్ సూర్యకాంత్ పేరును ఒక లేఖలో కేంద్ర న్యాయశాఖ మంత్రికి ఆయన తెలియజేశారు. గవాయ్ వారసుడి ఎన్నిక పక్రియను కేంద్ర ఇటీవల ప్రారంభించిన నేపథ్యంలో తాజా పరిణామం చోటుచేసుకుంది. నిబంధనల ప్రకారం సుప్రీంకోర్టు సీనియర్ జడ్జిని సీజేఐ పదవికి ఎంపిక చేస్తారు. ప్రస్తుతం అత్యున్నత న్యాయస్థానంలో జస్టిస్ కాంత్ సీనియర్ మోస్ట్ న్యాయమూర్తిగా ఉన్నారు. గవాయ్ నవంబర్ 23న పదవీ విరమణ చేయనున్నారు. దీంతో దేశ 53వ సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్ బాధ్యతలు చేపడతారు. 2027 ఫిబ్రవరి 9వ తేదీ వరకూ ఆయన ఈ పదవిలో ఉంటారు. హర్యానాలోని హిస్సార్‌లో 1962 ఫిబ్రవరి 10న జస్టిస్ సూర్యకాంత్ జన్మించారు. 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తి అయ్యారు. 370వ అధికరణ రద్దు, భావ ప్రకటనా స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, అవినీతి, పర్యావరణం, -మిగతా 2 లో



## దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా సవరణ

- త్వరలో ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లో నిర్వహణ
- కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్

**న్యూఢిల్లీ,**
దేశవ్యాప్తంగా ఎన్నికల జాబితాలలో సవరణలను చేపట్టనున్నట్టు కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ప్రకటించారు. తొలిదశ బీహార్‌లో విజయవంతంగా ముగిసిందని మలిదశ త్వరలో ఎన్నికలు జరుగనున్న రాష్ట్రాల్లో నిర్వహిస్తామని అన్నారు. సోమవారంనాడిక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆ వివరాలను సీఈసీ వెల్లడించారు. రెండో విడతలో 9 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాలు ఉంటాయని చెప్పారు. వీటిలో పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు ఉన్నాయి. వివిధ రాష్ట్రాల్లోని ఓటర్ల జాబితాను నవీకరించడం, ధృవీకరించడం, అనర్హులైన ఓటర్లను తొలగించడం, నిజమైన ఓటర్లను మాత్రమే జాబితాలో ఉంచడానికి ఎన్నికల కమిషన్ ఈ పక్రియ చేపడుతోంది. ఎన్నికల జాబితా క్వాలిటీపై ప్రతి ఎన్నికలకు ముందు రాజకీయ పార్టీలు లేవనెత్తుతున్నందున ఎస్ఐఆర్ పక్రియ చేపట్టడం అవసరమైందని సీఈసీ చెప్పారు. 1951 నుంచి 2004 వరకూ 8 సార్లు ఎస్ఐఆర్ నిర్వహించామని, చివరిసారిగా 21 ఏళ్ల క్రితం 2002-2004 మధ్య చేపట్టామని చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల బిహార్‌లో తొలి విడత ఎస్ఐఆర్ పూర్తి -మిగతా 2 లో

# మైనార్టీలను మోసం చేసిన కాంగ్రెస్

## బీజేపీ స్కూళ్లో శిక్షణ పొందిన రేవంత్

- బీఆర్ఎస్ హయాంలోనే వారికి మేలు జరిగింది
- మేము కొన్ని పొరపాట్లు చేసినా..మేలు చేశాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడి






**హైదరాబాద్, అక్టోబర్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రాష్ట్రంలో మైనార్టీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ మైనారిటీలను మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. మైనార్టీల కోసం రూ.4 వేల కోట్ల బ్జడెట్ పెడతామని చెప్పి ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. తాము కూడా కొన్ని కొన్ని పొరపాట్లు చేసి ఉంటే చేసుండొచ్చు కానీ.. ఇండియాలో మైనార్టీలకు కేసీఆర్ చేసినన్ని పనులు ఇంకెవరూ చేయలేదని కొనియాడారు. హైదరాబాద్‌లోని శంషాబాద్‌లో సోమవారం ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ మైనారిటీ నేతల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. -మిగతా 2 లో



## ఢిల్లీలో రోజురోజుకు క్షీణిస్తున్న గాలి నాణ్యత

- తీవ్రమైన వాయు కాలుష్యంతో తీవ్ర ఇబ్బందులు
- ఆస్పత్రుల్లో పెరుగుతున్న శ్వాసకోస కేసులు

**న్యూఢిల్లీ**
దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం రోజురోజుకూ క్షీణిస్తోంది. గాలి నాణ్యత సూచీ ప్రమాదకర స్థాయిలో నమోదవుతోంది. సోమవారం ఉదయం ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతంలో వాయు నాణ్యత సూచిక 315గా నమోదైంది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న డేటా ప్రకారం.. అశోక్ విహార్‌లో అత్యధికంగా ఏక్యూఐ 416గా నమోదైంది. ఆ తర్వాత గౌతమ్ పురి వద్ద 415, ఆనంద్ విహార్ వద్ద 366గా గాలి నాణ్యత సూచీ ఉంది. గణెశ్‌పూర్ వద్ద 318, జీటీబీ నగర్‌లో 302, కశ్మీర్ గేట్ ఐఎస్‌బీటీ ప్రాంతంలో 298, యమూర్ విహార్‌లో 287గా ఏక్యూఐ నమోదైంది. రాత్రికి ఒకటి లేదా రెండు చోట్ల తేలికపాటి వర్షం పడే అవకాశం ఉందని ఢిల్లీ ఆర్ఎమ్‌సీ అంచనా వేసింది. తీవ్రమైన వాయుకాలుష్యంతో ఢిల్లీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అనారోగ్యం బారిన పడుతున్నారు. ఢిల్లీ, నోయిడా, గురుగ్రామ్, ఫరీదాబాద్, ఘజియాబాద్‌లోని ఆసుపత్రుల్లో రోగుల సంఖ్య గణనీయంగా పెరిగింది. శ్వాసకోశ, ఛాతీలో నొప్పి, దగ్గు, గొంతు నొప్పి వంటి సమస్యలతో స్థానికులు ఆసుపత్రులకు వస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఎయిర్ క్వాలిటీ అండ్ వెదర్ ఫోర్‌కాస్టింగ్ అండ్ రిసెర్చ్ నివేదిక ప్రకారం..


-మిగతా 2 లో

## మహిళా అధికారులకు మంత్రుల వేధింపులు



- వేధింపు మంత్రులను తొలగించండి
- అర్ధరాత్రిళ్లు వారిని పిలిపించుకోవడం ఏమిటి
- కాంగ్రెస్ సర్కార్‌పై మండిపడ్డ కేంద్రమంత్రి బండి

**కరీంనగర్, అక్టోబర్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మహిళా అధికారులను కాంగ్రెస్ మంత్రులు వేధిస్తున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇంటికి పిలిచి వార్నింగ్‌లు ఇస్తున్నారని విమర్శించారు. అర్ధరాత్రి మహిళా అధికారులను ఇంటికి పిలిపించుకోవడం ఏమిటని ప్రశ్నల వర్షం కురిపించారు. -మిగతా 2 లో



## డిజిటల్ అరెస్ట్‌లపై అవగాహన కలిగించాలి

- అత్యంత భయంకరమైన ప్రమాదంగా గుర్తించాలి
- ఐపిఎస్ ప్రొబెషనర్లతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**న్యూఢిల్లీ,**
ప్రజలను చైతన్యం చేయడంతోనే డిజిటల్ అరెస్ట్ ముప్పను ఛేదించవచ్చని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఇందుకు పోలీస్ శాఖ చైతన్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. రాష్ట్రపతి భవన్‌లో ప్రొబేషనరీ ఐపీఎస్‌లను ఉద్దేశించి ప్రసంగించిన ముర్ము ఈ వ్యాఖ్యలు చేశారు. డిజిటల్ అరెస్టు పేరుతో సైబర్ నేరగాళ్లు ప్రజలను బెదిరింపులకు గురి చేస్తూ..భారీ మొత్తంలో డబ్బును కాజేస్తుండడంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆందోళన వ్యక్తం చేశారు. డిజిటల్ అరెస్టును ప్రజలకు ఉన్న అత్యంత భయంకరమైన ప్రమాదాల్లో ఒకటిగా పేర్కొన్నారు. ఇటువంటి వాటిని ఎదుర్కోవాలంటే సైబర్ నేరాలపై ప్రజలకు పోలీసులు సరైన అవగాహన కల్పించాలన్నారు. పోలీసుల పట్ల ప్రజలకు భయం ఉండకూడదని, వారు తమకు రక్షణగా నిలుస్తారనే గౌరవం ఉండాలని పేర్కొన్నారు.
సైబర్ నేరగాళ్లు వీడియో కాల్స్ చేసి..తాము పోలీసులమని బెదిరిస్తారని.. తాము చెప్పినట్లు చేయకపోతే డిజిటల్ అరెస్టు చేస్తామని భయపెడతారని ద్రౌపదీ ముర్ము అన్నారు. ఇటువంటి సమయాల్లో ప్రజలు చాకచక్యంగా వ్యవహరించి పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ డిజిటల్ -మిగతా 2 లో

## అధికారిక గృహాల మరమ్మత్తులు

- మరమ్మత్తుల కోసం 7 నుంచి 12 లక్షలకు పెంపు
- తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ



**హైదరాబాద్,అక్టోబర్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ అధికారిక గృహాల మరమ్మతుల ఖర్చుల పరిమితులు పెంచుతూ సర్కార్ నిర్ణయం తీసుకుంది. మంత్రులు, ఐఏఎస్, ఐపీఎస్, ఇతర అధికారుల గృహాల రిపేర్ ఖర్చులకు కొత్త సీలింగ్ లిమిట్లు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. మంత్రుల అధికారిక నివాసాల మరమ్మతుల -మిగతా 2 లో

## బీఆర్ఎస్ చర్చిల్లో ప్రచారం

- నిబంధనల ఉల్లఘనలతో మోసం
- ఆధారలతో ఈసీకి కాంగ్రెస్ నేతల ఫిర్యాదు




**హైదరాబాద్, అక్టోబర్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల కోడ్ ఉల్లంఘనలకు పాల్పడుతోందని ఎన్నికల ఆర్వోకు సోమవారం కాంగ్రెస్ ఎమ్మెల్సీలు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే శ్రీగణెశిష్, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్, మీడియా సెల్ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి కంప్లైంట్ చేశారు. కోడ్ ఉల్లంఘనలో భాగంగా చర్చిలకు వెళ్లి ప్రచారం చేస్తున్నట్లు ఆధారాలను ఆర్వోకి అందజేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. -మిగతా 2 లో

## దూసుకొస్తున్న మొంథా తుఫాన్

- సీఎం చంద్రబాబుకు ప్రధాని మోడీ ఫోన్
- అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ
- లోకేశ్‌కు ప్రధాని కార్యాలయంతో సమన్వయ బాధ్యతలు
- మంత్రులు అధికారులతో సమీక్షించిన చంద్రబాబు



**అమరావతి,అక్టోబర్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మొంథా తుఫాన్ రాష్ట్రం వైపు దూసుకొస్తోంది. ఏపీ సీఎం చంద్రబాబుకు ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్ చేశారు. మొంథా తుపాను ప్రభావం నేపథ్యంలో పలు అంశాలపై సీఎంతో ప్రధాని చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ముందస్తు చర్యలను మోదీకి చంద్రబాబు వివరించారు. అనంతరం ఆర్టీజీఎస్‌లో మంత్రులు లోకేశ్, అనిత, సీఎస్ విజయానంద్, ఇతర ఉన్నతాధికారులతో సీఎం సమిక్ష నిర్వహించారు. ప్రధాని కార్యాలయంతో సమన్వయం చేసుకోవాలని మంత్రి లోకేశ్‌కు సీఎం సూచించారు. -మిగతా 2 లో

## చిరంజీవి డీప్‌ఫేక్ కేసు

- దర్యాప్తు చేపట్టిన నగర పోలీసులు
- త్వరలోనే ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేస్తాం
- నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ వెల్లడి

**హైదరాబాద్ అక్టోబర్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మెగాస్టార్ చిరంజీవి ఫిర్యాదు చేసిన డీప్‌ఫేక్ కేసులో విచారణ చేస్తున్నట్లు నగర సీపీ సజ్జనార్ తెలిపారు. చిరంజీవి ఫొటోలను అశ్లీలంగా మార్ఫింగ్ చేసిన కేటుగాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. డీప్‌ఫేక్ కేసు విషయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. డీప్‌ఫేక్ మూలాల్లోకి వెళ్లి నిందితులను అరెస్ట్ చేస్తామని చెప్పారు. ఇలాంటి డీపీఫేక్ సెలబ్రిటీల కేసులు పెరిగే అవకాశం ఉందని అన్నారు. దీనిపై త్వరలోనే ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేసి విచారణ చేస్తామని -మిగతా 2 లో



# సుప్రీంకోర్టు తదుపరి సిజెఐగా జస్టిస్ సూర్యకాంత్

(మొదటి తరువాయి)

లింగ సమానత్వం వంటి కీలక తీర్పులు ఇచ్చిన ధర్మాసనాల్లో ఆయన ఉన్నారు. ఎన్నికల జవాబుదారీతనంపై తన నిబద్ధతను చాటుకుంటూ బిహార్ ఓటర్ల జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మంది వివరాలను వెల్లడించాలని ఇటీవల ఎన్నికల కమిషన్‌ను ఆయన ఆదేశించారు. సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్‌తో సహా బార్ అసోసియేషన్లలో మూడింట ఒక వంతు సీట్లు మహిళలకు రిజర్వ్ చేయాలని చారిత్రక ఆదేశాలు సైతం ఇచ్చారు. 2022లో ప్రధాని నరేంద్ర మోదీ పంజాబ్ పర్యటనలో భద్రతా లోపాలపై దర్యాప్తునకు ఐదుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించిన ధర్మాసనంలో ఆయన కూడా ఉన్నారు. రక్షణ బలగాలకు ఓఆర్‌ఓపీ స్కీమ్‌ను సైతం ఆయన ధ్రువీకరించారు. పెగాసస్ స్పైవేర్ కేసును విచారించిన ధర్మాసనంలోనూ జస్టిస్ సూర్యకాంత్ ఉన్నారు.

## దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా సవరణ

(మొదటి తరువాయి)

చేసినట్టు చెప్పారు. ఎస్ఐఆర్ ఫేజ్-2 షెడ్యూల్‌ను ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 28 నుంచి నవంబర్ 3 వరకూ ప్రింటింగ్/ట్రైనింగ్ ఉంటుంది. నవంబర్ 4 నుంచి డిసెంబర్ 4 వరకూ హౌస్ టు హౌస్ ఎన్యూమరేషన్ ఫేజ్ ఉంటుంది. హియరింగ్/వెరిఫికేషన్ పక్రియ డిసెంబర్ 9 నుంచి 2026 జనవరి 31 వరకూ జరుగుతుంది. 2026 ఫిబ్రవరి 7న తుది ఎన్నికల జాబితా విడుదలవువుంది.రెండో విడత ఎస్ఐఆర్ జరుగనున్న రాష్ట్రాల్లో ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్ , తమిళనాడు, గోవా, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, గుజరాత్, కేరళ, రాజస్థాన్ ఉన్నాయి. కేంద్ర పాలిత ప్రాంతాల్లో అండమాన్ నికోబార్ ఐలాండ్స్, లక్షద్వీప్, పుదుచ్చేరి ఉన్నాయి.

## ఢిల్లీలో రోజురోజుకూ క్షీణిస్తున్న గాలి నాణ్యత

(మొదటి తరువాయి)

గాలి నాణ్యత 447కు పడిపోవడం అంటే దాన్ని తీవ్ర వాయు కాలుష్యంగా పరిగణించ వచ్చు. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 0-100 మధ్య ఉంటే గాలి నాణ్యత బాగా ఉండి, కాలుష్యం లేదని, ˇm 100-200 మధ్య ఉంటే గాలి నాణ్యత మధ్యస్తంగా ఉందని అర్థం. గాలి నాణ్యత అధ్వాన్నంగా ఉందని, ఒఖిఎ 300-400 మధ్య ఉంటే గాలి నాణ్యత మరింత అధ్వాన్నంగా ఉందని, ఒఖిఎ 400-500 మధ్య ఉంటే కాలుష్యం తీవ్ర స్థాయిలో ఉందని అర్థం చేసుకోవచ్చు. ఈ నెల 29న ఢిల్లీలో మొదటిసారిగా కృత్రిమ వర్షాన్ని కురిపించేందుకు ఏర్పాట్లు చేశామని సీఎం రేఖా గుప్తా వెల్లడించారు. బురాయ్‌లో ప్రయోగాత్మక పరీక్ష విజయవంతమైందన్నారు. ఐఐటీ-కాన్పూర్ సహకారంతో ఢిల్లీ ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రాజెక్ట్‌కు ఐఎండీ, ఐఐటీఎమ్-పుణె తోడ్పాటును అందిస్తున్నాయి. దీపావళి తర్వాత పొగ మంచు సీజన్‌లో కాలుష్య కణాలను తగ్గించడానికి వాయువ్య ఢిల్లీలో అయిదు చోట్ల ఈ కృత్రిమ వర్షం కురిపించనున్నారు. ఇందుకోసం డీజీసీపీ అనుమతి పొందారు. సిల్వర్ అయోడైడ్ లేదా సోడియం క్లోరైడ్ లాంటి పదార్థాలను మేఘాల్లోకి విడుదల చేయడం ద్వారా కృత్రిమ వర్షాన్ని కురిపిస్తారు. ఈ వర్షం కారణంగా రాజధాని ప్రాంతంలో గాలి నాణ్యత మెరుగుపడే అవకాశం ఉంది.

## అధికారిక గృహాల మరమ్మత్తులు

(మొదటి తరువాయి)

కోసం రూ.20 లక్షల వరకు ఖర్చుకు అనుమతినిచ్చింది. ఐఎఎస్, ఐపిఎస్ అధికారుల గృహాలకు రూ.12 లక్షల వరకు సీలింగ్ పరిమితిని పెంచింది. ఇతర ప్రభుత్వ అధికారుల అధికారిక నివాసాల మరమ్మతులకు రూ.7 లక్షల వరకు ఖర్చు చేసేందుకు పర్మిషన్ ఇచ్చింది. పదిహేనేళ్ల క్రితం నిర్ణయించిన రేట్లను తాజాగా సోమవారం సడలించింది. పెరిగిన కూలీ, మెటీరియల్ ఖర్చుల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం పెంపు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆర్/బీ చీఫ్ ఇంజనీర్ సిఫార్సులపై ప్రభుత్వం ఆమోదం తెలిపింది. కొత్త లిమిట్ల అమలు వెంటనే చేయాలని ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ వికాస్ రాజ్ ఆదేశాలు జారీ చేశారు.

## మహిళా అధికారులకు మంత్రుల వేధింపులు

(మొదటి తరువాయి)

అలాంటి మంత్రులను కేబినేట్ నుంచి వెంటనే తొలగించాలని అన్నారు. ఈ మేరకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై కేంద్రమంత్రి బండి ఘాటు వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటికే మహిళల నమ్మకం కోల్పోయిందని ఎద్దేవా చేశారు బండి సంజయ్ కుమార్. సోమవారం కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించిన సందర్భంగా మీడియాతో కేంద్రమంత్రి మాట్లాడారు. మహిళా అధికారులపై కాంగ్రెస్ మంత్రుల వేధింపులపై రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో పోలీసులకే రక్షణ లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా అధికారులని వేధింపులకి గురిచేసిన ఆ మంత్రులను వెంటనే బర్తరఫ్ చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయని ఆరోపించారు బండి సంజయ్ కుమార్. రౌడీషీటర్లు పోలీసులపై హత్యాయత్నం చేస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టింపు లేదా..? అని ప్రశ్నించారు. పట్టపగలు గోరక్షకులపై కాల్పులు జరిపితే ఏం చేస్తున్నారు..? అని నిలదీశారు. తప్పు చేసిన రౌడీషీటర్లకు ఎంఐఎం అండగా ఉంటే వారికే వత్తాసు పలుకుతారా..? అని ్ర÷ర్ అయ్యారు. ఒక వర్గం ఓట్ల కోసం ఎంఐఎం నేతల కాళ్లు పట్టుకునే దుస్థితిలో కాంగ్రెస్ నేతలు ఉన్నారని ఎద్దేవా చేశారు. మహిళలు కాంగ్రెస్‌పై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని చెప్పుకొచ్చారు బండి సంజయ్ కుమార్. నెలకు రూ.2, 500లు, తులం బంగారం, స్కూటీపై కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తోందని ధ్వజమెత్తారు. యూపీ తరహాలో రౌడీషీటర్లపై ఉక్కుపాదం మోపాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. రౌడీషీటర్లు బయటకు రావాలంటేనే గజగజ వణికేలా చేయాలని హెచ్చరించారు. సర్దార్ వల్లభాయిపటేల్ 150వ ఐక్యతా మార్చ్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని యువతకు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ సర్దార్ వల్లభాయి పటేల్ చరిత్ర తెలుసుకోవాలని బండి సంజయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

## డిజిటల్ అరెస్టులపై అవగాహన కలిగించాలి

(మొదటి తరువాయి)

అరెస్టు ప్రభావం పోలీసు వ్యవస్థపైనా అధికంగా ఉంటుందన్నారు. సైబర్ నేరగాళ్లు పోలీసుల మాదిరి ప్రజలను నమ్మించి మోసం చేయడంతో.. అసలైన పోలీసులు ఎవరనే విషయాన్ని కూడా వారు గ్రహించలేకపోతున్నారు. దీనిని నివారించాలంటే సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, పోలీసులు నూతన సాంకేతికతపైనా పట్టు సాధించాలని సూచించారు.

# దేశం పరువు తీశారు

(మొదటి తరువాయి)

ఈ సందర్భంగా దేశంలోని తాజా పరిస్థితులపై ధర్మాసనం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. దేశంలో కుక్కల దాడుల ఘటనలు రోజురోజుకూ పెరుగుతుండటం ప్రజల్లో భయాందోళనలు కలిగిస్తోందని కోర్టు పేర్కొంది. "ఇలాంటి ఘటనలు నిరంతరం జరుగుతున్నాయి. దీని వల్ల విదేశాల దృష్టిలో మన దేశ ప్రతిష్ట దిగజారుతోంది. మేము కూడా వార్తా కథనాలను చదువుతున్నాం" అని జస్టిస్ విక్రమ్ నాథ్ వ్యాఖ్యానించారు.

**మానవులపై క్రూరత్వంపై ప్రశ్నించిన కోర్టు:**

ఈ పిటిషన్‌పై విచారణ జరుగుతుండగా, ఒక న్యాయవాది కుక్కలపై జరుగుతున్న క్రూరత్వాన్ని ప్రస్తావించారు. దీనికి ధర్మాసనం ఘాటుగా స్పందిస్తూ.. "మరి మానవులపై వీధి కుక్కలు చేసే క్రూరత్వం గురించి మీరు ఏమంటారు?" అని ప్రశ్నించింది. ప్రజా భద్రతను నిర్లక్ష్యం చేయడం మామూలు విషయం కాదంటూ తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఈ రకమైన ఘటనలే దేశాన్ని విదేశీయులు తక్కువ చేసి చూసేలా చేస్తాయని కోర్టు పేర్కొంది.

**సీఎస్‌లకు సమన్లు.. నవంబర్ 3న హాజరు కావాలి:**

వీధి కుక్కల నియంత్రణకు సంబంధించిన 'యానిమల్ బర్త్ కంట్రోల్ (ఏబీసీ) రూల్స్, 2023' అమలుపై తీసుకున్న చర్యలకు సంబంధించి అఫిడవిట్లు సమర్పించాలని గతంలో (ఆగస్టు 22న) ఇచ్చిన ఆదేశాలపై కూడా సుప్రీంకోర్టు తీవ్ర అసంతృప్తిని



వ్యక్తం చేసింది. దాదాపు రెండు నెలల సమయం ఇచ్చినప్పటికీ, చాలా రాష్ట్రాలు అఫిడవిట్లను దాఖలు చేయకపోవడంపై ధర్మాసనం ఆగ్రహించింది. "మా ఉత్తర్వులపై కనీసం చలనం లేదా? రెండు నెలలు టైం ఇచ్చిన అఫిడవిట్లు ఎందుకు దాఖలు చేయలేదు?" అని ప్రశ్నించింది. పశ్చిమ బెంగాల్, తెలంగాణ ప్రభుత్వాలు, ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (ఎంసీడీ) మినహా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల చీఫ్ సెక్రటరీలకు కోర్టు సమన్లు జారీ చేసింది. వారంతా నవంబర్ 3న కోర్టు ఎదుట వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలని జస్టిస్ విక్రమ్ నాథ్ ఆదేశించారు.

**ఢిల్లీ సీఎస్‌కు కూడా నోటీసు:**

ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ అఫిడవిట్ దాఖలు చేసినప్పటికీ, జాతీయ రాజధాని ప్రాంతం (ఎన్‌సీటీ) తరఫున ఢిల్లీ ప్రభుత్వం అఫిడవిట్ సమర్పించకపోవడంపై కూడా ధర్మాసనం మండిపడింది. ఢిల్లీ చీఫ్ సెక్రటరీ కూడా నవంబర్ 3న తప్పనిసరిగా హాజరు కావాలని, అఫిడవిట్ ఎందుకు సమర్పించలేదో వివరణ ఇవ్వాలని ఆదేశించింది. "నోటీసులు అందరికీ పంపబడ్డాయి. ఈ విషయం గురించి వార్తాపత్రికలు, సోషల్ మీడియాలో విస్తృతంగా వచ్చింది. మీ అధికారులు వార్తాపత్రికలు చదవడం లేదా? వారికి తెలిసినా ముందుకు రాలేదా? ఇది ప్రజా ప్రయోజన వ్యాజ్యం. నవంబర్ 3న అందరు చీఫ్ సెక్రటరీలు హాజరు కావాలి. లేదంటే, మేము ఆడిటోరియంలో కోర్టును నిర్వహిస్తాం" అని న్యాయమూర్తి హెచ్చరించారు. ఆదేశాలను పాటించని పక్షంలో జరిమానాలు విధించడం, ఇతర కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ధర్మాసనం స్పష్టం చేసింది.

**కేసు నేపథ్యం:**

దేశ రాజధాని ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతంలో వీధి కుక్కల దాడులు, సమస్యలు తీవ్రం కావడంతో సుప్రీంకోర్టు జులైలో సుమోటోగా ఈ కేసును స్వీకరించింది. ఆగస్టు 22న, కోర్టు ఈ కేసు పరిధిని దేశవ్యాప్తంగా విస్తరించింది. కుక్కలను స్టెరిలైజేషన్ చేసి, వ్యాక్సిన్ వేసి తిరిగి వాటి స్థానిక ప్రాంతంలోనే వదలాలని (ఏబీసీ నియమాల ప్రకారం) ఆదేశించింది. అలాగే వీధి కుక్కలకు ఆహారం పెట్టడానికి ప్రత్యేక జోన్‌లను ఏర్పాటు చేయాలని స్థానిక సంస్థలను ఆదేశించింది. అయితే ఈ ఆదేశాల అమలులో రాష్ట్రాల నిర్లక్ష్యంపైనే కోర్టు తాజా ఆగ్రహం వ్యక్తం చేసి

# మైనార్టీలను మోసం చేసిన కాంగ్రెస్

(మొదటి తరువాయి)

ఈ సందర్భంగా రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. ఈ విషయాన్ని ఇతర రాష్ట్రాల్లో అసదుద్దీన్ ఒవైసీ కూడా చెప్పారు. కానీ ఇక్కడ చెప్పరని విమర్శించారు. రాష్ట్రంలో నడుస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం కాదని.. ఇది కాంగ్రెస్-బీజేపీ కలిసి నడిపిస్తున్న ప్రభుత్వమని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క మైనార్టీ ఎమ్మెల్యే కానీ, ఎమ్మెల్సీ కానీ లేరని అన్నారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీల్లోనైనా ఒక్క మైనార్టీ లీడర్‌ను కూడా ఎమ్మెల్సీలేదని దుయ్యబట్టారు. షబ్బీర్ అలీ, అజారుద్దీన్ లాంటి వారు కూడా కాంగ్రెస్‌కు కనిపించలేదా? అని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ ఇచ్చినట్లే ఇచ్చి అజారుద్దీన్‌ను పక్కన పెట్టేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్రికెట్‌లో అజారుద్దీన్ కట్ షాట్‌లు కొడితే.. ఇక్కడ అజారుద్దీన్‌కే రేవంత్ రెడ్డి కట్ చేసేశారని ్ర÷ర్ అయ్యారు. బుల్డోజర్ రాజ్యం నడవదని యూపీపై రాహుల్ గాంధీ విమర్శించారని.. ఇక్కడ అదే బుల్డోజర్ రాజ్యం నడుస్తుంటే రాహుల్ గాంధీ ఎందుకు సైలెంట్‌గా ఉన్నారని ప్రశ్నించారు. హైడ్రా గురించి రాహుల్ గాంధీ సైలెంట్‌గా ఉంటారని విమర్శించారు. రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌తో పాటు మరో తొమ్మిది మంది ఎమ్మెల్యే పార్టీ మారారని మండిపడ్డారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలను మీరు ఏ పార్టీలో ఉన్నారని వారిని అడగాలని.. వాళ్లు సమాధానం చెప్పలేరని విమర్శించారు. ఇదే విషయంపై కడియం శ్రీహరిని ప్రశ్నిస్తే.. 'ఎక్కడ ఉండాలో అక్కడే ఉన్నా' అని సమాధానం చెప్పారని. ఇది వాళ్ల పరిస్థితి అంటూ ఎద్దేవా చేశారు. సీబీఐ, ఈడీ, ఐటీ వంటి సంస్థలు మోదీ జేబు నించే సంస్థలని రాహుల్ గాంధీ విమర్శిస్తే.. రేవంత్ రెడ్డి మాత్రం కాళేశ్వరం కేసు సీబీఐకి అప్పగిస్తారని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి బంధువుకు కేంద్రంలో కాంట్రాక్టులు వస్తాయని.. బదులుగా రేవంత్ రెడ్డి కూడా బీజేపీ నేతలకు లాభం చేకూరుస్తారని ఆరోపించారు. మోదీ తెచ్చిన చట్టాలను బీజేపీ పాలిత రాష్ట్రాలకంటే తొందరగా ఇక్కడ రేవంత్ అమలు చేస్తారని విమర్శించారు. ఇది బడే భాయ్ కోసం రేవంత్ రెడ్డి చేసిన పని అంటూ ఎద్దేవా చేశారు. మహిళలకు ఫ్రీ బస్ అని చెప్పి పురుషులకు టికెట్ రేట్ డబుల్ చేశారని విమర్శించారు. కాంగ్రెస్ మాట తప్పిందని.. రెండేళ్లు అయిపోయాయి.. ఇంకో మూడేళ్లలో కూడా వీళ్లు చేసేది ఏమీ ఉండదని కేటీఆర్ విమర్శించారు. శంషాబాద్‌లో బీఆర్ఎస్ మైనార్టీ నేతలతో జరిగిన సమావేశంలో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ షాదీ ముబారక్ వంటి పథకాన్ని ప్రవేశపెట్టారు.. షాదీ ముబారక్ కింద రూ.లక్ష ఇస్తే.. మేం అంతకంటే ఎక్కువ ఇస్తామని కాంగ్రెస్ చెప్పిందని.. మైనార్టీలను కాంగ్రెస్ ఓటు బ్యాంక్‌కుగా చూస్తోందని ఆరోపించారు. మైనార్టీ స్కూళ్లను కేసీఆర్ ప్రారంభించారని.. మైనార్టీ స్కూల్స్‌తో ఎంతో మంది విద్యార్థులు డాక్టర్లు అవుతున్నారన్నారు. నాలుగు ఉన్న మెడికల్ కాలేజీలు కేసీఆర్ 34కు పెంచారని.. విద్యార్థులకు 20 లక్షల స్కాలర్‌షిప్ ఇచ్చారని.. పదేళ్లలో ఎన్నో పనులు చేశారన్నారు. మోదీ స్కూల్లో చదివానని.. చంద్రబాబు కాలేజీకి వెళ్లానని.. రాహుల్ దగ్గర ఉద్యోగం చేస్తున్నానని రేవంత్ బహిరంగంగానే చెబుతున్నారని.. చౌకీదార్ చోర్ అని రాహుల్ అంటే.. రేవంత్ రెడ్డి కాదు కాదు.. ఆయన నా పెద్దన్న అని చెబుతున్నాడన్నారు. సీబీఐ, ఈడీ, ఐటీ వంటి సంస్థలు మోదీ జేబు సంస్థలు అని విమర్శిస్తే.. రేవంత్ రెడ్డి మాత్రం కాళేశ్వరం కేసు సీబీఐకి అప్పగిస్తారని.. ఒక సంవత్సరం క్రితం పొంగులేటి ఇంటిపై ఈడీకి రైడ్స్ అయ్యాయని.. ఒకటి కాదు రెండు రోజులు రైడ్స్ అయ్యాయని గుర్తు చేశారు. నోట్లు లెక్కపెట్టే మెషిన్లను లోపలికి తీసుకెళ్లిన దృశ్యాలు అంతా చూశారని. అంత జరిగిన తర్వాత ఏమైంది.. ఏమీ కాలేదు.. అంతా సైలెంట్ అంటూ విమర్శించారు.

# బీఆర్ఎస్ చర్చిల్లో ప్రచారం




(మొదటి తరువాయి)

అభ్యర్థి పేరు, ఫోటోతో కూడిన ఓటర్ స్లిప్స్ పంపిణీ చేస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీపై రిటర్నింగ్ ఆఫీసర్‌కి ఫిర్యాదు చేశామని మీడియా సెల్ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. చర్చిలలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలు ఓటరు పోల్ చిట్టీలను పంచుతూ అడ్డంగా దొరికారని మండిపడ్డారు. ఆధారాలతో సహా రిటర్నింగ్ ఆఫీసర్ కు ఫిర్యాదు చేశామని తెలిపారు. కోడ్ ఉల్లంఘనకు పాల్పడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థిపై చర్యలు తీసుకోవాలని కోరారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అధికార దుర్వినియోగం చేసినట్లే.. ఇప్పుడు కూడా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు బరితెగిస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడే కాదు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా అక్రమాలు చేస్తున్నారని ఆరోపించారు. కేటీఆర్ పోంగనాలు కొడుతున్నారా్ని ్ర÷ర్ అయ్యారు. కేటీఆర్, హరీష్ దొంగతనం చేసి మాగంటి సునీతకు అంటగడుతున్నారని విమర్శించారు. సునీత గెలవడం బీఆర్ఎస్ నేతలకు ఇష్టం లేనట్టుంది.. ఓడిపోతారని తెలిసే పిచ్చి నాటకాలు వేస్తున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. నిజాయితీగా ఎన్నికల్లో గెలిస్తే హర్షిస్తాము.. బీఆర్ఎస్ నేతలు సునీత మంచి కోసం పని చేయాలన్నారు. కేసీఆర్ గురించి మాట్లాడితే దుబాయ్ శేఖర్ అనే పిలవాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తాము ఏం చేసినా చెల్లుతుందని బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ తన సొంత మీడియాలో ప్రకటనలు ఇస్తోందని.. వాటిని అభ్యర్థి లెక్కలో జమకట్టాలన్నారు. కాంగ్రెస్ క్యాండిడేట్ పై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల రూల్స్ ఉల్లంఘిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ.. 'ఎన్నికలను ఆదర్శంగా నిర్వహించాలని మేం ప్రయత్నిస్తున్నాం. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించడం సరికాదు. చర్చిలలో ప్రచారం చేయడం తప్పు. పోల్ స్లిప్స్ పంచితే చర్యలు తీసుకోవాల్సిందే. జూబ్లీహిల్స్ ప్రజలు నవీన్ యాదవ్‌ను గెలిపించాలని నిర్ణయించుకున్నారు. దొంగ దారిలో గెలిస్తే చర్యలు తప్పకుండా ఉంటాయని హెచ్చరించారు.

# చిరంజీవి డీప్‌ఫేక్ కేసు

(మొదటి తరువాయి)



ఆయన వెల్లడించారు. చాదర్‌ఘాట్ కాల్పుల కేసులో కూడా పురోగతి ఉందని స్పష్టం చేశారు. త్వరలో అన్ని వివరాలు వెల్లడిస్తామని సీపీ సజ్జనార్ స్పష్టం చేశారు. మెగాస్టార్ చిరంజీవి ఫోటోలను మార్ఫింగ్ చేసి అశ్లీల వీడియోలుగా మార్చి వెబ్‌సైట్లు, సోషల్ మీడియాలో దుండగులు పోస్ట్ చేశారు. దీంతో అవి వైరల్‌గా మారాయి. దీనిపై ఆయన వెంటనే సీపీ వీసీ సజ్జనార్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం కోర్టును సైతం ఆశ్రయించటంతో న్యాయస్థానం ఆదేశాలతో సైబర్‌క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. తన పేరును దెబ్బతీసేలా డీప్‌ఫేక్ వీడియోలు రూపొందిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను మెగాస్టార్ చిరంజీవి కోరారు.

## దూసుకొస్తున్న మొంథా తుఫాన్

(మొదటి తరువాయి)

ప్రతి గంటకూ తుపాను కదలికలను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాలు, వరదలకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలి. కాల్వ గట్లు పటిష్టం చేసి పంటలకు నష్టం జరగకుండా చూడాలి. వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలి. ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. దీంతో అప్రమత్తమైన అధికార యంత్రాంగం అన్ని విభాగాల చర్యలు చేపట్టింది. ఇక మొంథా తుఫాన్ ప్రభావంపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్లో మాట్లాడారు. కేంద్ర సాయం పూర్తి స్థాయిలో ఉంటుందని ప్రధాని హామీ ఇచ్చారు. ఇక మొంథా తుఫాను ప్రభావంపై సచివాలయం నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. తుఫానుపై ఆర్టీజీఎస్‌లో మంత్రులు, అధికారులతో చర్చించారు. ప్రతీ గంటకు తుఫాన్ కదలికలను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వర్షాలు, వరదలకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. కాలువ గట్లు పటిష్టం చేసి పంట నష్టం జరగకుండా చూడాలని అధికారులకు చెప్పారు. ఈ సమీక్షలో మంత్రి లోకేష్, అనిత, సీఎస్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రేపటి ప్రస్తుతం కాకినాడకు 680 కి.మీ దూరంలో ఉన్న మొంథా తుఫాన్.. 16 కి.మీ వేగంతో తీరాన్ని సమీపిస్తోంది. దీని ప్రభావంతో కృష్ణా జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. గుంటూరు, బాపట్ల, ఎన్టీఆర్, పల్నాడు, పశ్చిమ గోదావరి జిల్లాలకు భారీ వర్షాలు పడనున్నాయి.

**2025 అక్టోబర్ 28, మంగళవారం తెలుగు పంచాంగం**




మాసం - పక్షం
కార్తీక మాసం
శుక్ల పక్షం
తిథి
అష్టమి: అక్టోబర్ 27 రాత్రి 10:43 అక్టోబర్ 28 రాత్రి 11:32 వరకు
నవమి: అక్టోబర్ 28 రాత్రి 11:32 అక్టోబర్ 29 రాత్రి 12:26 వరకు
నక్షత్రం
శ్రవణం: అక్టోబర్ 27 రాత్రి 8:29
అక్టోబర్ 28 రాత్రి 8:48 వరకు
ధనిష్ఠ: అక్టోబర్ 28 రాత్రి 8:48
అక్టోబర్ 29 రాత్రి 9:14 వరకు
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:49 - 5:33
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:38 - 12:22
అమృతకాలం: మధ్యాహ్నం 1:45 - 3:25
అశుభ సమయాలు
రాహుకాలం: మధ్యాహ్నం 3:00 - 4:29
యమగండం: ఉదయం 9:13 - 10:42
గుళికా: ఉదయం 6:18 - 7:46
దుర్ముహూర్తం: ఉదయం 8:07 - 8:56, మధ్యాహ్నం 12:22 - 1:11
వర్జ్యం: రాత్రి 11:04 - 12:43

# ప్రశాంతంగా ముగిసిన మద్యం దుకాణాల లక్కీ డ్రా





**నాగర్‌కర్నూల్, అక్టోబర్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నాగర్‌కర్నూల్ జిల్లాలోని 67 మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియ సోమవారం ఉదయం 11 గంటలకు కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో లక్కీ డ్రా ద్వారా ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించబడింది. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధ్యక్షతన, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, ఎక్సైజ్ శాఖ అధికారి గాయత్రి సమక్షంలో ఈ కార్యక్రమం సాగింది. మొత్తం 1518 దరఖాస్తులు అందగా, ఒక్కో షాపుకు సంబంధించిన దరఖాస్తుదారులను ఆహ్వానించి, వారి సమక్షంలో లక్కీ డ్రా నిర్వహించారు. వినియోగించిన టోకెన్లను అందరికీ చూపిస్తూ, ఫొటో, వీడియో చిత్రీకరణతో పూర్తి పారదర్శకతను పాటించారు. టోకెన్ కలిగి ఉన్నవారికే లోనికి ప్రవేశం కల్పించడంతో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రక్రియ సజావుగా సాగింది. నూతన ఎక్సైజ్ పాలసీ నిబంధనల ప్రకారం, లైసెన్స్ ఫీజు చెల్లించేందుకు వేదిక వద్దనే అవసరమైన ఏర్పాట్లు చేశారు. కలెక్టరేట్ పరిసర ప్రాంతాల్లో కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో శాంతియుత వాతావరణం నెలకొంది. ముందస్తు చర్యల్లో భాగంగా ఫైరింగ్, అంబులెన్స్, వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్, పోలీసు శాఖల అధికారులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

## 42% బీసీ రిజర్వేషన్ల అంశంపై బీఎస్పీ ధర్నాకు పిలుపు




**నాగర్‌కర్నూలు, అక్టోబర్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) ఆధ్వర్యంలో నవంబర్ 1న హైదరాబాద్ ఇందిరాపార్క్‌లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల అంశాన్ని 9వ షెడ్యూల్‌లో చేర్చాలన్న డిమాండ్‌తో విశాల ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షులు బోనాసి రాంచందర్ అడ్వకేట్ తెలిపారు. ఈ మేరకు బాబు జగ్జీవన్‌రామ్ భవన్‌లో ధర్నా గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రస్తుతం బీసీలకు అమలవుతున్న 27 శాతం రిజర్వేషన్లను 42 శాతానికి పెంచి 9వ షెడ్యూల్‌లో చేర్చాలని బీఎస్పీ పార్టీ డిమాండ్ చేస్తోంది. మాన్యవర్ కాన్షిరాం గారి నేతృత్వంలో గతంలో 42 రోజుల పాటు పార్లమెంట్ ఎదుట మండల్ కమిషన్ అమలుకు నిరసన కార్యక్రమాలు నిర్వహించాం. ఇప్పుడు కూడా అదే స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చేందుకు ఈ ధర్నా చేపడుతున్నాం," అని పేర్కొన్నారు. దేశ జనాభాకు అనుగుణంగా విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలన్నది బీఎస్పీ పార్టీ విధానమని తెలిపారు. ఇందిరాపార్క్‌లో జరిగే ధర్నా కార్యక్రమానికి బీసీ మేధావులు, విద్యార్థులు, బుద్ధిజీవులు, బీసీ సంఘాల నాయకులు, బీఎస్పీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మాజీ రాష్ట్ర ఈసీ మెంబెర్ పృథ్వీరాజ్, జిల్లా ఇంచార్జ్‌లు బీసమోళ్ల యోసేఫ్, కళ్యాణ్, జిల్లా కోశాధికారి దాస్, నాగర్‌కర్నూల్ అసెంబ్లీ అధ్యక్షులు మడుపు నాగేష్, కల్వకుర్తి అసెంబ్లీ నాయకులు నర్సింహ్మా, రమేష్, గిరి, ప్రవీణ్, అచ్చంపేట్ అసెంబ్లీ నాయకులు రవి, శ్రీను, బీఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు రాంచందర్, రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి మత్స్య కారుల 4వ మహాసభలకు పోస్టర్ విడుదల



**మానకొండూర్, అక్టోబర్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణ మత్స్య కార్మికుల సంఘం ఆధ్వర్యంలో నవంబర్ 25, 26, 27 తేదీలలో కరీంనగర్ లో నిర్వహించనున్న రాష్ట్ర 4వ మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా టీఎంకేఎస్ కోశాధికారి పప్పు సదానందం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మానకొండూర్ మండల కేంద్రంలో మహాసభల పోస్టర్‌ను ఆయన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో దేవంపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షులు కలవేని సంపత్, ఖాదర్గూడెం అధ్యక్షులు కీసరి శంకర్, వేగురుపల్లి అధ్యక్షులు ల్యాగల మల్లేశం, వివిధ గ్రామాల డైరెక్టర్లు పిట్టల సారయ్య, వీర్ల గోపి తదితరులు పాల్గొన్నారు.

## జగద్గిరిగుట్ట డంపింగ్ యార్డ్ వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు



**జగద్గిరిగుట్ట, అక్టోబర్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** హెచ్.ఎం.టి ఖాళీ స్థలంలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ వల్ల స్థానిక ప్రజలకు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మండల కార్యవర్గ సభ్యుడు ప్రవీణ్ ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం గుట్ట నుండి షాపూర్ వరకు వేలాది వాహనాలు సంచరిస్తుండగా, చుట్టుపక్కల బస్తీల్లో వేల కుటుంబాలు నివసిస్తున్నాయి. పలు బస్తీల నుంచి చెత్త సేకరించిన వాహనాలు డంపింగ్ యార్డ్‌కు చేరే సమయంలో రాంకీ యాజమాన్యం, మున్సిపల్ అధికారుల అశ్రద్ధ వల్ల ట్రాఫిక్ సమస్యలు తీవ్రతరం అవుతున్నాయి. చెత్త సేకరణ వాహనాలు రోడ్లపై చెత్తను పడేస్తుండటంతో విపరీతమైన వాసన, దోమల బెడద ప్రజలను వేధిస్తోంది. ఫలితంగా డెంగ్యూ, మలేరియా వంటి వైరల్ జ్వరాలు వ్యాపిస్తున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ నేడు గుదిబండగా మారిందని వాపోతున్నారు. రోడ్డు మీద చెత్త వేస్తే జరిమానా విధించే అధికారులు, చెత్త వాహనాలు రాంగ్ రూట్‌లో ఆపి రోడ్లపై చెత్త వేస్తున్నా స్పందించకపోవడం దేనికి సంకేతమని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇకనైనా అధికారులు, యాజమాన్యం ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ఘనంగా కార్తీక వనభోజనాలు



**జగద్గిరిగుట్ట, అక్టోబర్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని భూదేవి హిల్స్ రోడ్ నెంబర్ -2లో కార్తీక మాసం సందర్భంగా మొదటి సోమవారం రోజున సోదరిమణులు అందరూ కలిసి వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆధ్యాత్మికత, సాంఘిక సమైక్యతకు ప్రతిరూపంగా సాగిన ఈ కార్యక్రమానికి కొలుకుల జైహింద్ ముఖ్యఅతిథిగా హాజరై వనభోజనాలను ప్రారంభించారు. వనభోజనాల్లో విట్టల్ ముదిరాజ్, మల్లేశ్వరరావు, డాక్టర్ శ్రీనివాస్, శ్రీను హనుమంతు, రమేష్, రఘు, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి కేంద్రాల్లో దాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోండి కలెక్టర్ :ఇలా త్రిపాఠి

**వర్షాకాల ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు**



**నల్లగొండ, అక్టోబర్ 27 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** కనగల్ మండలం పగిడిమర్రి లోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె సోమవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు ధాన్యం తడవటంపై కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం నిర్వహణలో లోపాల కారణంగా, సంబంధిత ఏ పీ ఎం, సెంటర్ ఇన్చార్జిల కు ఆమె తక్షణమే షోకాజ్ నోటీసులు జారీ చేశారు ఆరుకాలం కష్టపడి పండించి పంట సెంటర్లకు తీసుకువచ్చిన రైతుల ధాన్యాన్ని తడవకుండా చూడవలసిన బాధ్యత సెంటర్ నిర్వాహకులదేనని తెలిపారు.

## మిర్యాలగూడ రైతు బజార్‌లో ఆకస్మిక తనిఖీలు





**మిర్యాలగూడ, అక్టోబర్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మిర్యాలగూడ పట్టణంలోని రైతు బజార్‌ను శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఈరోజు ఉదయం 5:00 గంటలకు ఆకస్మికంగా సందర్శించారు. మార్కెట్ అంతా తిరిగి పరిశీలించిన ఆయన, పారిశుద్యంపై ప్రత్యేక దృష్టి సారించారు. రైతులకు, ప్రజలకు ఇబ్బంది లేకుండా మార్కెట్ పరిసరాలు శుభ్రంగా ఉండాలన్న దృక్పథంతో మున్సిపల్ సిబ్బందికి సూచనలు చేశారు. రైతులు రోడ్డుపై కాకుండా తమకు కేటాయించిన షాపుల్లోనే కూరగాయలు పెట్టాలని సూచిస్తూ, వ్యాపారులతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు ప్రతిరోజూ కూరగాయల వేస్టేజ్‌ను శుభ్రపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. రైతు బజార్‌ను పరిశుభ్రంగా, ప్రజలకు అనుకూలంగా ఉంచేందుకు అవసరమైన మార్గదర్శకాలను అందించారు.

## ఎంఆర్వోగా బాధ్యతలు స్వీకరించిన జయశ్రీకు ఘన సన్మానం



**కడ్తాల్, అక్టోబర్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కడ్తాల్ మండల కేంద్రానికి మండల రెవెన్యూ అధికారి (ఎంఆర్వో)గా పదవి బాధ్యతలు స్వీకరించిన జయశ్రీను అమనగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు గూడూరు భాస్కర్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. నూతన పదవిలోకి అడుగుపెట్టిన ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజాసేవలో నిబద్ధతతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జాంగిర్ అలీ, కల్వకుర్తి అసెంబ్లీ యువ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ ఇమ్రాన్ బాబా, కడ్తాల్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు పిప్పల యాదయ్య, యువ కాంగ్రెస్ నాయకులు రాజేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. సన్మాన కార్యక్రమం సౌహార్దపూర్వకంగా, ఆత్మీయతతో సాగింది. ప్రజల సమస్యల పరిష్కారంలో నూతన ఎంఆర్ఓ చురుకుగా వ్యవహరించాలని నాయకులు ఆకాంక్షించారు.

# గీతా పారాయణ నూతన భవన నిర్మాణానికి భారీ విరాళం

**షాద్‌నగర్, అక్టోబర్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** షాద్‌నగర్‌లో గీతా పారాయణ నూతన భవన నిర్మాణానికి మొగిలిగిద్దకు చెందిన వ్యాపారవేత్త అనుమారీ మురళీధర్ గుప్తా నాలుగు లక్షల రూపాయల విరాళాన్ని పారాయణ కమిటీకి చెక్కు రూపంలో అందజేశారు. ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలకు అంకితభావంతో ముందుకు వచ్చిన ఆయన విరాళం, భవన నిర్మాణానికి బలమైన తోడ్పాటుగా నిలుస్తుందని కమిటీ సభ్యులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో గీతా పారాయణ కమిటీ అధ్యక్షులు స్వరాజ్ బాబు, స్థల దాత ఇలకుర్తి నారాయణ, పలభట్ల పాండురంగం, నక్క నరసింహులు, బండారి శంకర్, కుక్కునూరు వెంకటేష్ గుప్తా, గాజవాడ యశ్వంత్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లాలో మద్యం దుకాణాల లాటరీ ప్రక్రియ పారదర్శకంగా పూర్తి



**శంషాబాద్, అక్టోబర్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్):** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 2025 –2027 సంవత్సరాలకు రంగారెడ్డి జిల్లాలోని 249 A4 మద్యం దుకాణాల కేటాయింపు లాటరీ పద్ధతిలో పూర్తిగా పారదర్శకంగా నిర్వహించబడిందని జిల్లా కలెక్టర్ శ్రీ సి. నారాయణ రెడ్డి తెలిపారు. సోమవారం శంషాబాద్‌లోని మల్లికా కన్వెన్షన్ హాల్‌లో జరిగిన ఎంపిక కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సరూర్‌నగర్ ఎక్సైజ్ యూనిట్‌కు చెందిన 138 మద్యం దుకాణాలకు సంబంధించి 7,845 దరఖాస్తులు, శంషాబాద్ యూనిట్‌కు చెందిన 111 దుకాణాలకు 8,536 దరఖాస్తులు అందినట్లు వెల్లడించారు. లాటరీ ప్రక్రియను సరూర్‌నగర్ యూనిట్‌కు కలెక్టర్ స్వయంగా పర్యవేక్షించగా, శంషాబాద్ యూనిట్‌కు జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ పర్యవేక్షణలో నిర్వహించారు. ఎంపిక కార్యక్రమాన్ని అబ్కారీ మద్యనిషేధ శాఖాధికారులు ఉజ్వల రెడ్డి (సరూర్‌నగర్) మరియు కృష్ణప్రియ (శంషాబాద్) సమక్షంలో నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పూర్తి పారదర్శకతతో లాటరీ ప్రక్రియను నిర్వహించడం ద్వారా అర్హులైన దరఖాస్తుదారులకు న్యాయం జరిగిందని పేర్కొన్నారు. జిల్లాలోని మొత్తం 249 మద్యం షాపుల ఎంపికను ప్రజల ముందు బహిరంగంగా నిర్వహించడం విశేషంగా నిలిచిందని తెలిపారు.

# లష్కర్ గూడలో యాదవ సంఘం ఆధ్వర్యంలో సదర్ సమ్మేళనం

### పాల్గొన్న ఎమ్మెల్యే మల్ రెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్టు, అక్టోబర్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని అబ్దుల్లాపూర్ మెట్టు మండలంలో లష్కర్ గూడ అల్లి యాదవ సంఘం ఆధ్వర్యంలో అబ్దుల్లాపూర్ మెట్ కూడలిలో సదర్ సమ్మేళనం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి యాదవ సంఘం నాయకులతో మమేకమై, సంఘం అభివృద్ధికి తన పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అబ్దుల్లాపూర్ మెట్టు మండల మాజీ జెడ్పీటిసి బింగి దేవదాస్ గౌడ్, బాటసింగారం రైతు సేవా సహకార సంఘం చైర్మన్ కొత్తపల్లి జైపాల్ రెడ్డి, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కరాచారి, లష్కర్ గూడ గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ అల్లే యాదయ్య యాదవ్, మాజీ వార్డ్ నెంబర్ పల్లె కృష్ణ యాదవ్, మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. లష్కర్ గూడ యాదవ సంఘం నాయకులుగా అల్లే బిక్షపతి యాదవ్, ఐలయ్య యాదవ్, బాలరాజు యాదవ్, మల్లేష్ యాదవ్, చిన్న బిక్షపతి యాదవ్, భాను ప్రసాద్ యాదవ్, ప్రసాద్ సాయి యాదవ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో టిపిసిసి ఆధ్వర్యంలో టూరిజం ప్లాజాలో సమీక్ష సమావేశం...

### పాల్గొన్న మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్..



**జూబ్లీహిల్స్, అక్టోబర్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో టీపీసీసీ ఆధ్వర్యంలో టూరిజం ప్లాజా లో జరిగిన సమీక్ష సమావేశంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, డివిజన్ లలో బాధ్యతలు చేపట్టిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్ లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణపై సమీక్షను నిర్వహించారు.

# టాప్ గేర్ లో దూసుకు వెళ్తున్న బీఆర్ఎస్





స్టార్ క్యాంపెయినర్స్ తో దూసుకెళ్తున్న గులాబీ శ్రేణులు



**జూబ్లీహిల్స్, అక్టోబర్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్):** బీఆర్ఎస్ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రచారంలో ఆది నుండి చురుగ్గా పాల్గొంటుంది. బీఆర్ఎస్ ప్రచార దూకుడును చూసి కాంగ్రెస్ శ్రేణులు వేల వేల వేలవేల పోతున్నాయి. బిజెపి శ్రేణులు బీఆర్ఎస్ కు అందనంత దూరంలో ఉన్నారు. సోమవారం వెంగళ్రావు నగర్ డివిజన్ పరిధిలోనీ సిద్ధార్థ నగర్ ఎజి కాలనీలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి మాగంటి సునీత గోపినాథ్ ప్రచారంలో పాల్గొన్నారు. వీరితో పాటు రాష్ట్ర రవాణా శాఖ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, మాజీ జడ్పీ చైర్ పర్సన్ తుల ఉమా , ప్రముఖ న్యాయవాది, స్థానిక కార్పొరేటర్ దేదీప్య విజయ్ తో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పడుతూ సునితమ్మ విజయానికి కృషి చేస్తామని హామీ అందించారు. గోపన్న సేవలను ఎన్నటికీ మరిచిపోమని నియోజకవర్గం ఇంత అభివృద్ధి పథంలో ఉండడానికి వారి సేవలే కారణమని ఈ సందర్భంగా కాలనీవాసులు గుర్తు చేసుకున్నారు.

# ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల విడుదలపై దున్నపోతుకు ఏబీవీపీ వినతి



**హుస్నాబాద్, అక్టోబర్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) హుస్నాబాద్ శాఖ ఆధ్వర్యంలో వినతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దున్నపోతుకు వినతిపత్రం అందజేశారు. ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంసాని రాకేష్ మాట్లాడుతూ, “రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పట్ల మొండి వైఖరి ప్రదర్శిస్తోంది. గత రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో రెండు సార్లు ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు బకాయిల విడుదల కోసం బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో, మళ్లీ విద్యార్థి సంఘాలు ఉద్యమానికి సిద్ధమవుతున్నాయి. ఇది ప్రభుత్వానికి విద్యావ్యవస్థపై ఉన్న చిత్తశుద్ధిని సూచిస్తుంది,” అని విమర్శించారు. ‘దసరాకు 600 కోట్లు, దీపావళికి 600 కోట్లు ఇస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. విద్యార్థులను అడుక్కునే స్థితికి నెట్టడం, పేద మధ్యతరగతి విద్యార్థులకు విద్యను దూరం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రగా కనిపిస్తోంది,” అని రాకేష్ మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి, పెండింగ్‌లో ఉన్న ?8,300 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా మంత్రులను, ముఖ్యమంత్రిని అడ్డుకునే కార్యక్రమాలు చేపడతామని, తెలంగాణ ఉద్యమం తరహాలో విద్యార్థి లోకం మరో ఉద్యమానికి సిద్ధమవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా హాస్టల్స్ కన్వీనర్ రాజేష్, నగర కార్యదర్శి చరణ్, నగర ఉపాధ్యక్షులు రాజు, రాహుల్, నగర సంయుక్త కార్యదర్శి అంజి, ఎస్ఎఫ్‌డీ కన్వీనర్ రిత్విక్, సంతోష్, సిద్దు తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## స్కాలర్షిప్ పేరిట విద్యను వ్యాపారంగా మార్చిన ప్రైవేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి- టీవీ వైయస్



**హుస్నాబాద్, అక్టోబర్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** స్కాలర్షిప్, ల్యాప్‌టాప్‌ల పేరుతో విద్యను వ్యాపారంగా మార్చిన ప్రైవేట్ విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని టీవీ వైయస్ రాష్ట్ర అధ్యక్షుడు కర్ర శ్రీధర్ రెడ్డి డిమాండ్ చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఈ విద్యా సంవత్సరం ముగిసేలోపు పదవ తరగతి విద్యార్థులను ఆకర్షించేందుకు స్కాలర్షిప్‌లు, ఉచిత ల్యాప్‌టాప్‌లు అంటూ ప్రచారం చేస్తూ, ముందుగా తమ కళాశాలలో అడ్మిషన్ తీసుకుంటేనే రాయితీలు ఇస్తామని చెప్పి తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఈ తతంగం అంతా సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం జరుగుతున్నప్పటికీ ఇంటర్మీడియట్ జిల్లా అధికారులు స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోందని విమర్శించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలను నిర్వీర్యం చేయాలన్న కుట్ర భాగంగా ఈ చర్యలు జరుగుతున్నాయని, ప్రభుత్వ వేతనాలు తీసుకుంటూ కొందరు అధికారులు ప్రైవేట్ కళాశాలలకు మద్దతు ఇస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి, ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్న కళాశాలలపై తగిన చర్యలు తీసుకోవాలని, లేకపోతే తీవ్ర ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

### అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య సూచన



**మంచిర్యాల, అక్టోబర్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య సూచించారు. సోమవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయ భవనంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. హమాలివాడ, సూర్యనగర్ కాలనీల్లో నీటి సమస్య, భూముల పట్టా మార్పు, సర్వే, వృద్ధాప్య పింఛన్, ఇందిరమ్మ ఇల్లు, సేంద్రీయ ఉత్పత్తుల అవుట్‌లెట్‌కు స్థలం కేటాయింపు, కుటుంబ వివాదాలపై పలు దరఖాస్తులు అందాయి. ప్రతి అర్జీపై సమగ్రంగా స్పందించి, తగిన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ఎవరు ఆపలేరు

### - ఎంపీ మల్లు రవి
### -జూబ్లీహిల్స్ అభివృద్ధే నవీన్ యాదవ్ లక్ష్యం



**జూబ్లీహిల్స్, అక్టోబర్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రజల కోసం పనిచేసే కాంగ్రెస్ పార్టీ గెలుపును ఎవరు ఆపలేరని పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవి స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి ప్రణాళికలు ప్రజల మన్ననలు పొందుతున్నాయని, ఇప్పుడు కాంగ్రెస్ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అత్యధికంగా విద్యావంతులు ఉన్నారని, దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ ప్రధాని కావాలన్న కోరిక ప్రజల్లో ఉన్నదని, ఈ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ గెలిచి రాహుల్ గాంధీకి గిఫ్టుగా ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బీసీలకు చైతన్యం కలిగించాలన్న సంకల్పంతో రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన సీఎం రేవంత్ రెడ్డి సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధే తన ఏకైక లక్ష్యమని, పై స్థాయిలో అందుబాటులో ఉన్న అన్ని శక్తులను వినియోగించి ప్రజల కోసం కృషి చేస్తానని తెలిపారు. సమావేశంలో రాష్ట్ర ఫిషరీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సెల్‌ఫోన్లకు సీఈఐఆర్ పోర్టల్ వరంలాంటిది

### -డీఎస్పీ కె. శివరాం రెడ్డి




**నల్గొండ, అక్టోబర్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** డిజిటల్ యుగంలో మొబైల్ ఫోన్ సురక్షితంగా ఉంచుకోవడం అత్యవసరమని, పోగొట్టుకున్న వెంటనే నంబర్ బ్లాక్ చేసి బ్యాంకు ఖాతాలను రక్షించుకోవాలని డీఎస్పీ కె. శివరాం రెడ్డి సూచించారు. నల్గొండ వన్ టౌన్ పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా 47 మొబైల్ ఫోన్లను ట్రేస్ చేసి బాధితులకు అందజేశారు. ఫోన్ రికవరీలో కీలక పాత్ర పోషించిన కానిస్టేబుల్ కె. సత్యనారాయణను శాలువా కప్పి సత్కరించారు. బాధితులు డీఎస్పీ, వన్ టౌన్ సీఐ ఎమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, పోలీస్ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

# హైదరాబాద్ మరో పాకిస్తాన్ కాబోతుందా?

**-రాష్ట్రంలో లోపించిన శాంతి భద్రతలు**
**-హోంమంత్రి లేని పోలీస్ శాఖ**
**-హైదరాబాద్ లో నిద్ర పట్టని జనం**
**-ప్రభుత్వ వైఫల్యమే కారణం**
**-జిల్లా బిజెపి అధ్యక్షుడు దుప్పల్లి నారాయణ ఆరోపణ**




**వనపర్తి అక్టోబర్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే చాలు శాంతిభద్రతలకు భద్రత లేకుండా పోతుందని ప్రభుత్వ వైఫల్యం వల్లనే రాష్ట్రానికి గుండెకాయ లాంటి హైదరాబాద్ నగరంలో హత్యలు అత్యాచారాలు బాంబు పేలుళ్లు వంటి సంఘటనలు జరుగుతున్నాయని బీజేపీ జిల్లా అధ్యక్షులు డి.నారాయణ ఆరోపించారు. అసమర్థత ప్రభుత్వం కాంగ్రెస్ ప్రోత్సాహం వల్లనే కొంతమంది ఎంఐఎం గుండాలు ఉగ్రవాదుల ముసుగుల్లో హైదరాబాదు నడి ఒడ్డున దాడులకు తెగ పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిన్న కాకమున్న నిజాంబాద్ జిల్లాలో పోలీస్ కానిస్టేబుల్ పై రియాజ్ అనే దొంగ కత్తితో పొడిచి హత్య చేశాడని అది మరువకముందే ఘట్కేసర్ ప్రాంతంలో అక్రమంగా ఎంఐఎం పశువుల మాఫియా దర్జాగా వాహనాలలోపశువులను తరలిస్తున్న విషయాన్ని అడ్డుకున్న గో రక్షకుడు ప్రశాంత్ సింగ్ అనే వ్యక్తిపై ఎంఐఎం దుండగులు కాల్పులు జరపడం ఈ ఈ ప్రభుత్వం అసమర్థత కాదా అని ఆయన ప్రశ్నించారు. విచ్చలవిడిగా పశుసంపదను కబేలాలకు తరలిస్తూ మూగజీవాలను నరికి చంపుతున్న ఎంఐఎం రౌడీ షీటర్ ముఠాలు ప్రభుత్వానికి అనుసంధానం ఉందని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం ప్రోత్సాహం వల్లనే ఇదంతా జరుగుతుందని ఎంఐఎం నాయకులకు భయపడి ముఖ్యమంత్రి దిక్కుబిక్కుమని ప్రభుత్వాన్ని పరిపాలిస్తున్నాడని ఆరోపించారు. ఈ సంఘటనలు మరవకముందే హైదరాబాద్ సౌత్ ఈస్ట్ డిసిపి చైతన్య పై కత్తితో దాడి చేసిన విషయం గుర్తు చేశారు. చాదర్ఘట్ విక్టోరియా గ్రౌండ్ లో జరిగిన ఈ ఘటన చైల్డ్ స్నాక్స్ దొంగను పట్టుకునే క్రమంలో సౌత్ ఈస్ట్ డిసిపి చైతన్య పై కత్తితో దాడి చేసి పారిపోతుండగా ప్రాణ రక్షణ కోసం డిసిపి చైతన్య రెండు రౌండ్ల కాల్పులు చేసి ప్రాణాలతో బయటపడ్డాడని ఆయన గుర్తు చేశారు. ఓవర్ అనే నిందితుడు గతంలోనే 25 కేసులు ఉన్నాయని అతనిపై రౌడీషీటర్ కూడా నమోదు ఉన్నప్పటికీ రెండుసార్లు పీడీ యాక్ట్ కేసు అనుభవిస్తూ రెండు సంవత్సరాల పాటు జైల్లో కూడా ఓమర్ అనే ఎంఐఎం ఏజెంటు పోలీసులపై కత్తితో దాడి చేయడం ఈ ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విధంగా కొద్దిగా రోజుల వ్యవధిలోనే వరుసగా కాల్పుల కలకలం కత్తిపోట్ల కలకలం హైదరాబాదులో అంతుచిక్కకుండా కొనసాగుతున్నాయని మరికొన్ని రోజుల్లో బాంబు పేలుళ్లు జరిగిన కూడా ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు హోంశాఖ మంత్రి లేకపోవడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. రాష్ట్ర మంత్రివర్గంలో ప్రధాన మంత్రిగా హోంశాఖ ఎందుకు ఈ ప్రభుత్వం కేటాయించలేదని ముఖ్యమంత్రి దీనికి సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. హోం శాఖ మంత్రి తో పాటు ఇతర శాఖల మంత్రులు కూడా నిద్రమత్తులో దోచుకో దాచుకో అనే విధంగా పరిపాలిస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. పది సంవత్సరాలు అధికారంలో లేనంత మాత్రాన అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకోవడం కోసం మాత్రమేనని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను పూర్తిస్థాయిలో అదుపు పెట్టకుంటే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆధ్వర్యంలో ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. హైదరాబాద్ నగరంలో పది లక్షల సిసి కెమెరాలు ఏర్పాటు చేసినట్లు గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం మరోపక్క దేశంలోనే శాంతి భద్రతలో రెండో స్థానంలో హైదరాబాద్ ఉందని ఊక దంకుడు ఉపన్యాసాలు చెప్పుకోవడం తప్ప ఉద్ధరించింది శూన్యమని ఆయన అన్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్ 10 లక్షల సీసీ కెమెరాలు. హైదరాబాదులో పటిష్టమైన భద్రత ఎక్కడ ఉందని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి హైదరాబాద్ పై ప్రత్యేక దృష్టి పెట్టి శాంతి భద్రతలను కాపాడాలని ఉగ్ర ముఠాలను ఎంఐఎం ఏజెంట్లను శాశ్వతంగా కట్టడి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే రాబోయే రోజులు హైదరాబాద్ లో నివసించాలంటే ప్రజలు బిక్కుబిక్కుమని భయపడుతూ భయభ్రాంతులకు గురవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు, జిల్లా కోశాధికారి బండార్ కుమార్ స్వామి. జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్. పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి నల్లవోతుల అరవింద కోశాధికారి కూన శ్రీకాంత్ కడమంచి శివ చిన్న రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం అభివృద్దే నా ధ్యేయం: ఎమ్మెల్యే మల్ రెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్టు, అక్టోబర్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభివృద్ధే తన ధ్యేయమని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి స్పష్టం చేశారు. ఈరోజు ఇబ్రహీంపట్నం చెరువు కట్ట సుందరీకరణ పనులపై పలు శాఖల అధికారులతో కలిసి పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "రూ.18 కోట్ల వ్యయంతో చెరువు కట్ట సుందరీకరణ పనులు చేపట్టనున్నాం. రానున్న రోజుల్లో చెరువు పరిసరాలు రూపురేఖలు మారతాయి. నియోజకవర్గంలో వందలాది కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించడం నా బాధ్యత," అని పేర్కొన్నారు. చెరువు కట్టపై జరుగుతున్న ప్రమాదాలను నివారించేందుకు ఉప్పరిగూడా కూడలిలో అండర్‌పాస్ లేక ఫ్లైఓవర్ నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్‌ఈ శ్రీనివాస్, ఆర్&బీ ఎస్‌ఈ రవిశంకర్, హెచ్‌ఎండీఏ ఈఈ రజిత, హెచ్‌ఆర్డీసీఎల్ ఈఈ మహబూబ్ మియా, పీఆర్‌ఈఈ సుదర్శన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి, ఎమ్మార్వో అనిత, ఏసీపీ రాజు, ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్, సీఐ మహేందర్ రెడ్డి, పలువురు అధికారులు, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి&షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**అబ్దుల్లాపూర్ మెట్టు, అక్టోబర్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని యాచారం మండలానికి చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాల కింద చెక్కులు పంపిణీ కార్యక్రమం ఇబ్రహీంపట్నం ప్రజా భవన్ (క్యాంపు ఆఫీస్)లో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, మొత్తం 69 మంది లబ్ధిదారులకు రూ.69 లక్షల 8 వేల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పేద కుటుంబాల ఆర్థిక భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి & షాదీ ముబారక్ పథకాలు ఎంతో ఉపయుక్తంగా నిలుస్తున్నాయి. ప్రతి అర్హులైన లబ్ధిదారునికి ఈ పథకాల ప్రయోజనం అందేలా చర్యలు తీసుకుంటున్నాం," అని పేర్కొన్నారు. కార్యక్రమంలో యాచారం మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరసింహ, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లికా పాండు తదితరులు పాల్గొన్నారు.

# నర్సింగ్ భట్ల మత్స్య సంఘం చెరువులపై అక్రమ కబ్జాలు

**-సభ్యుల ఆందోళన**



**మంచాల, అక్టోబర్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)** నర్సింగ్ భట్ల మత్స్య సహకార సంఘం ఆధీనంలో ఉన్న గంగాదేవి చెరువు మరియు కొత్త చెరువులపై ఇటీవల చోటుచేసుకున్న అక్రమ కబ్జాలు సంఘ సభ్యులను తీవ్ర ఆందోళనకు గురిచేశాయి. సొసైటీ సభ్యుడైన అంబటి అంజయ్య, గంగాదేవి చెరువులో రెండు ఎకరాల మేర భూమిని స్వయంగా ఆక్రమించి, ప్రైవేట్ చేపల చెరువుగా మార్చుకున్నాడు. ఈ చర్యతో మిగతా సభ్యులు భయభ్రాంతులకు లోనవుతూ, అడిగిన వారిపై దురుసుగా ప్రవర్తిస్తున్నాడు. సంఘ నియమాలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ, సమష్టి ప్రయోజనాలను తాకట్టు పెట్టిన ఈ చర్యపై తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. ప్రస్తుతం ఎలక్టెడ్ బాడీ లేకపోవడం వల్ల ఈ అక్రమాలు మరింత ఊపందుకున్నాయి. ఈ పరిస్థితిని ఆసరాగా తీసుకొని, గంగాదేవి చెరువు (315 ఎకరాలు 4 గుంటలు), కొత్త చెరువు (225 ఎకరాలు 28 గుంటలు) వంటి విలువైన మత్స్య సంపదను కొందరు వ్యక్తులు స్వాధీనం చేసుకోవడం బాధాకరం. మత్స్య సహకార సంఘం తరపున, ఈ ఆక్రమణదారులు తక్షణమే చెరువు భూమిని విడిచిపెట్టాలని, లేకపోతే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ మేరకు మాజీ అధ్యక్షుడు గుండు వెంకటేశం, మాజీ సెక్రటరీ గుండు శ్రీను, సంఘ సభ్యులంతా సంయుక్తంగా పత్రికా ప్రకటన విడుదల చేశారు. అధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, చెరువులను ఆక్రమణదారుల నుండి విముక్తి కలిగించాలని వారు కోరుతున్నారు.

# బోడుప్పల్ -చిల్కానగర్ ప్రధాన రహదారి విస్తరణకు శంకుస్థాపన





**బోడుప్పల్, అక్టోబర్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)** బోడుప్పల్ నగరపాలక సంస్థ పరిధిలోని అంబేద్కర్ విగ్రహం నుండి చిల్కానగర్ చౌరస్తా వరకు విస్తరించనున్న ప్రధాన రహదారి పనులకు ఈరోజు శంకుస్థాపన జరిగింది. హెచ్ఎండిఏ నిధుల ద్వారా రూ.10 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ అభివృద్ధి కార్యక్రమానికి మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ, మేడ్చల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబు గారి సహకారంతో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. బోడుప్పల్ -చెంగిచర్ల ప్రధాన రహదారి, బోడుప్పల్ -చిల్కానగర్ ప్రధాన రహదారి విస్తరణ పనులు ప్రారంభమయ్యాయని వెల్లడించారు. మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ మాట్లాడుతూ, ఈ రహదారి విస్తరణతో స్థానిక ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయని, బోడుప్పల్ నుండి సికింద్రాబాద్, హైదరాబాద్ నగరానికి వెళ్లే ప్రయాణికులకు ఈ మార్గం ఎంతో ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్, బొమ్మక్ కళ్యాణ్, చీరాల నర్సింహా, గుర్రాల వెంకటేష్ యాదవ్, భూక్యా సుమన్, కృపాసాగర్ ముదిరాజ్, పులకండ్ల జంగారెడ్డి, వెంకటేష్ గుప్తా, హరినాథ్ రెడ్డి, సీనియర్ నాయకులు, అధికారులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కొలువుదీరిన శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ ఆలయ పాలకవర్గం



**తుక్కుగూడ, అక్టోబర్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని రావిరాల శ్రీ సూర్యగిరి ఎల్లమ్మతల్లి ఆలయ పాలకవర్గం ఇవాళ అధికారికంగా కొలువుదీరింది. తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని ఆలయంలో జరిగిన కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. గుడి శాశ్వత ఛైర్మన్‌గా రెడ్డిగళ్ల రత్నం కొనసాగుతుండగా, కమిటీ సభ్యులుగా గొనేమోని బాలరాజ్, తొండేటి గోవర్ధన్ రెడ్డి, పటోళ్ల అర్జున్, ఎరుకల శ్రీలత, మద్దుల చంద్రశేఖర్ రెడ్డి, కొటగళ్ల పల్లవి బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్‌ఆర్) మాట్లాడుతూ, "ఆలయ కమిటీలో అన్ని వర్గాలకు ప్రాధాన్యత కల్పించడం ద్వారా సామాజిక సమతుల్యతకు దోహదపడతాం. దేవాలయ విశిష్టత, అభివృద్ధి పెరిగేలా చర్యలు తీసుకోవాలి," అని ఆకాంక్షించారు. పాలకవర్గ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించిన కేఎల్‌ఆర్, "నిజాయితీ, దైవభక్తితో పని చేసి ప్రతీ భక్తుడికి ఇబ్బందులు లేకుండా అమ్మవారి దర్శన భాగ్యం కలిగేలా చూడాలి," అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మోహన్ రావు, దేవాదాయశాఖ అధికారి ప్రణీత్, డైరెక్టర్ల కుటుంబసభ్యులు, కాంగ్రెస్ నేతలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

# కారుణ్య నియామక పత్రాలు అందజేసిన సీపీ గౌష్ ఆలం

## నలుగురు అభ్యర్థులకు జూనియర్ అసిస్టెంట్ పోస్టులు



**కరీంనగర్, అక్టోబర్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ సోమవారం నలుగురు అభ్యర్థులకు కారుణ్య నియామక పత్రాలు అందజేశారు. సర్వీస్‌లో ఉండగా తండ్రులు మృతిచెందిన కారణంగా వీరు జూనియర్ అసిస్టెంట్‌లుగా నియమితులయ్యారు. వీరిలో వి. అఖిల, ఎం. అరుణ్ కుమార్, ఎం. రిషి కుమార్, మహమ్మద్ సకీబ్ ఉద్దీన్ ఉన్నారు. విధుల్లో చిత్తశుద్ధితో పనిచేసి పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని సీపీ ఆకాంక్షించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ పాల్గొన్నారు.

# వరి కోతలు చేయవద్దు

**రైతులకు సూచించిన వ్యవసాయ అధికారులు**



**ఎలిగేడు, అక్టోబర్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్**
: పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలంలోని సుల్తానాపూర్ గ్రామంలో సోమవారం వరి పొలాలను జిల్లా వ్యవసాయ అధికారి బత్తిన శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా వూర సత్యనారాయణ రావు సాగుచేసిన దాన్-75 రకానికి చెందిన పంటను పరిశీలించి, పిలకల పరిమాణం, గొలుసుల దృఢత్వం, గింజ బరువు తదితర అంశాలను పరిశీలించారు. రానున్న మూడు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ప్రస్తుతం వరి కోతలను చేపట్టవద్దని రైతులకు సూచించారు. వరి కొనుగోలు కేంద్రాలు త్వరలోనే ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. రైతులు తమ పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకురావడానికి ముందు నాణ్యత ప్రమాణాలు పాటించాలని, తాలు, తప్ప, రాళ్లను తొలగించి మాత్రమే కేంద్రానికి తరలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎం. ఉమాపతి, ఏఈఓ గణేష్, పలువురు రైతులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారుల సమస్యలపై బిఎస్పీ ఆందోళన

## పరిష్కారం లేకపోతే ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ముట్టడి హెచ్చరిక

**నాగర్ కర్నూల్, అక్టోబర్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నాగర్ కర్నూల్ పట్టణంలోని చిరు వ్యాపారుల సమస్యలను పరిష్కరించకపోతే త్వరలో ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ముట్టడి చేస్తామని బహుజన సమాజ్ పార్టీ (బిఎస్పీ) నేతలు హెచ్చరించారు. ఈ రోజు బిఎస్పీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఈసీ సభ్యుడు పృథ్వీరాజ్, జిల్లా ఇంచార్జ్ కళ్యాణ్, జిల్లా కోశాధికారి దాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ట్రాఫిక్ పేరుతో నిరుపేద చిరు వ్యాపారులపై కక్షపూరితంగా వ్యవహరించడం తగదని స్పష్టం చేశారు. రొట్టెలు కొట్టి, పండ్లు అమ్మి, పాన్ డబ్బాలు పెట్టుకుని జీవనం సాగించే వారిపై ప్రతి పదిహేను రోజులకు జేసీబీతో దాడులు చేయడం దారుణమని మండిపడ్డారు. ఇటువంటి చర్యలకు ఏ రూల్ బుక్‌లో




ఆధారం ఉందని ప్రశ్నించారు. పట్టణంలో చిన్న వర్షం పడితేనే రోడ్లపై నీరు నిలిచిపోతుందని, కొల్లాపూర్ చౌరస్తా, శ్రీపురం రోడ్ బీసీ కాలనీల్లో మౌలిక సదుపాయాల కొరత తీవ్రంగా ఉందని గుర్తు చేశారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించిన రాజకీయ నాయకులపై చర్యలు తీసుకోకుండా, చిరు వ్యాపారులపై మాత్రమే దాడులు చేయడం అన్యాయమని విమర్శించారు. అధికారులు ప్రజల కోసం పని చేయాలే తప్ప, రాజకీయ నాయకుల ఆదేశాలకు లోబడి వ్యవహరించరాదని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో అధికారుల బాధ్యత ప్రజల పట్ల ఉండాలని, కేవలం 2-3 సంవత్సరాల పదవీకాలంలో పేదల మనసుల్లో స్థానం సంపాదించుకోవాలని సూచించారు. చిరు వ్యాపారుల సమస్యలపై ఎమ్మెల్యే స్పందించి తక్షణమే పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. లేదంటే ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ముట్టడి తప్పదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి హర్ష ముదిరాజ్, అసెంబ్లీ అధ్యక్షుడు మడుపు నాగేష్, నాయకులు పరుశరామ్, శంకర్, మధు, రాములు, శ్రీను, రాంచందర్, బిఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షుడు రాంచందర్, రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరులకు సైకిల్ ర్యాలీ ద్వారా నివాళులు



**హుస్నాబాద్, అక్టోబర్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా హుస్నాబాద్ పట్టణంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుండి ప్రారంభమైన ఈ ర్యాలీని ఏసిపి ఎస్. సదానందం నేతృత్వంలో పోలీసులు, విద్యార్థులు కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి సదానందం మాట్లాడుతూ, "సైకిల్ తొక్కడం వల్ల పర్యావరణ కాలుష్య నివారణతో పాటు శరీర దారుఢ్యం పెరుగుతుంది. అమరవీరుల సేవలను స్మరించుకోవడమే కాకుండా, మరుగున పడిపోతున్న సైకిల్ వినియోగాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ ర్యాలీ చేపట్టాం" అని తెలిపారు. సుమారు 50 మంది విద్యార్థులు పోలీసులతో కలిసి పట్టణ ప్రధాన వీధుల్లో సైకిల్ ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో హుస్నాబాద్ సీఐ కె. శ్రీనివాస్, ఎస్సై లక్ష్మారెడ్డి, బాలుర హై స్కూల్ పిడి ఆర్. శ్రీనివాస్, ఉపాధ్యాయుడు లక్కిరెడ్డి వీరారెడ్డి, హుస్నాబాద్ ఎంఎండి గ్రూప్ సభ్యులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ నిబంధనలు ఉల్లంఘిస్తోంది

**కాంగ్రెస్ నేతల ఫిర్యాదు**

**జూబ్లీహిల్స్, అక్టోబర్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరుగుతున్న ఉప ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తోందని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. ఈ మేరకు కాంగ్రెస్ ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, బల్మూర్ వెంకట్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, మీడియా కమిటీ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి కలిసి జూబ్లీహిల్స్ ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ, "ఏం చేసినా చెల్లుతుందన్న అహంకారంతో బీఆర్ఎస్ పార్టీ వ్యవహరిస్తోంది. నమస్తే తెలంగాణ, టీ న్యూస్ వంటి మీడియా సంస్థలు బీఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా మాత్రమే వార్తలు ప్రసారం చేస్తున్నాయి. ఇవి ప్రచార వార్తలు




కాకుండా, అభ్యర్థి ఖర్చుగా పరిగణించాలి. మీడియా మానిటరింగ్ కమిటీ ఆమోదం లేకుండా వీడియోలు ప్రసారం చేయడం నిబంధనలకు విరుద్ధం" అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఫోటోతో పోలింగ్ స్లిప్పులు పంపిణీ చేయడం, సోషల్ మీడియాలో బహిరంగంగా ప్రచారం చేయడం వంటి చర్యలు ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తున్నాయని ఆరోపించారు. "ఎన్నికలు పారదర్శకంగా జరగాలి. నిబంధనల ఉల్లంఘనలకు తావు ఉండకూడదు. ప్రజల ఆశీర్వాదం కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు ఉంది. జూబ్లీహిల్స్ ప్రజలు ఇప్పటికే తమ నిర్ణయం తీసుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ ఓటమిని ముందుగానే గ్రహించి పిచ్చి నాటకాలు చేస్తోంది" అని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు. కేటీఆర్ స్వయంగా పొంకనాలు కొడుతున్నారని, బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత ఓడిపోవాలని చూస్తున్నట్టుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. "బీఆర్ఎస్ ప్రతిపక్షంలో ఉన్నా అక్రమాలకు పాల్పడుతోంది. మేము అన్ని ఆధారాలతో రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశాం. తప్పనిసరిగా చర్యలు తీసుకుంటారని నమ్ముతున్నాం" అని నేతలు స్పష్టం చేశారు.

# శిథిలావస్థలో ఆర్టీసీ-2 డిపో కాంపౌండ్ వాల్

-ప్రయాణికుల భద్రతపై ప్రశ్నలు
- అధికారులు స్పందించాలని ప్రజల డిమాండ్



**కరీంనగర్, అక్టోబర్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ పట్టణంలోని ఆర్టీసీ -2 డిపో చుట్టూ నిర్మించిన కాంపౌండ్ వాల్ శిథిలావస్థకు చేరుకుంది. ఫుట్‌పాత్‌పై నడిచే ప్రయాణికులు ఎప్పుడు కూలుతుందోనని భయభ్రాంతులకు లోనవుతున్నారు. ఈ మార్గం గుండా ఏసీపీ కార్యాలయానికి వెళ్లాల్సి ఉండటంతో రోజూ అనేక మంది ప్రజలు ఈ ప్రాంతంలో నడవాల్సి వస్తోంది. అయినప్పటికీ, ప్రమాదకరంగా మారిన ఈ కాంపౌండ్‌పై అధికారులు స్పందించకపోవడం స్థానికులను ఆందోళనకు గురిచేస్తోంది. "పాత గోడను తొలగించి, భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా కొత్తగా నిర్మించాలి" అనే డిమాండ్‌ను ప్రజలు గట్టిగా వినిపిస్తున్నారు. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని సంబంధిత శాఖలు తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# రాష్ట్రస్థాయి బాలమిత్ర అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానం



**హుస్నాబాద్, అక్టోబర్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బాలల హక్కుల ప్రజా వేదిక ఆధ్వర్యంలో నవంబర్ 14 బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని 14 సంవత్సరాల వయస్సు కలిగిన విద్యార్థులకు రాష్ట్రస్థాయి బాలమిత్ర అవార్డులు అందించనున్నట్లు సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు వలస సుభాష్ చంద్రబోస్ తెలిపారు. విద్యార్థులు దరఖాస్తు చేయగలిగే రంగాలు: దేశభక్తి పాటలు, భరతనాట్యం, గిటార్, కీబోర్డు, ఫ్లూటు, పర్వతాహెూరణ, యోగా, చిత్రలేఖనం, కార్టూన్స్, కవిత్వం, జానపద నృత్యం, జానపద పాటలు, మిమిక్రీ, మ్యాజిక్, సైకిలింగ్, వాలీబాల్, కబడ్డీ, కోకో, బ్యాడ్మింటన్, చెస్, ఫుట్‌బాల్, రన్నింగ్, జాతీయ సమైక్యత శిబిరం, కరాటే, కూచిపూడి, కోలాటం, తబలా, బతుకమ్మ, స్విమ్మింగ్, బాస్కెట్‌బాల్, స్కేటింగ్, టెన్నిస్, అర్చరీ. ఈ రంగాలలో ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులు తమ మెరిట్ సర్టిఫికెట్లు, బయోడేటా, ఫోటోతో కూడిన దరఖాస్తును పోస్టు ద్వారా పంపించవలసి ఉంటుంది. దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ నవంబర్ 5, 2025 సాయంత్రం 5 గంటల వరకు. దరఖాస్తులు ఈ చిరునామాకు పంపించవలెనువలస సుభాష్ చంద్రబోస్, రాష్ట్ర అధ్యక్షుడు, బాలల హక్కుల ప్రజా వేదిక, ఇంటి నెం. 2-92, గ్రామం: కూరెల్ల, మండలం: కోహెడ, జిల్లా: సిద్దిపేట, పిన్: 505473. ఈ కార్యక్రమంలో చిన్నారి విద్యార్థులు టి. పవన్, బి. యశ్వంత్, జి. మహేష్, ఎన్. కిరణ్ కుమార్, టి. వీరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు చట్టపరంగా 42% రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి



**హుస్నాబాద్, అక్టోబర్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బీసీలకు న్యాయం చేయాలంటే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే ముందు చట్టపరంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిందేనని తెలంగాణ ముదిరాజ్ మహాసభ హుస్నాబాద్ మండల అధ్యక్షుడు పొన్నబోయిన శ్రీనివాస్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చినప్పటికీ, కోర్టుల తీర్పుల నేపథ్యంలో పార్టీ పరంగా ఇవ్వగలమని చెప్పడం బీసీలను మోసం చేసినట్లేనని విమర్శించారు. మాకు రావాల్సిన వాటా మాకే ఇవ్వాలని, అవసరమైతే పార్లమెంట్‌లో చట్టం చేయించేలా కేంద్రంపై ఒత్తిడి తెచ్చి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. పార్టీ పరంగా ఇవ్వడం వల్ల ఇతర పార్టీల్లో రిజర్వేషన్లు అమలుకాకపోతే బీసీలకు అన్యాయం జరుగుతుందని, అందువల్ల చట్టబద్ధంగా రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని స్పష్టం చేశారు. లేకపోతే బీసీల హక్కుల కోసం మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు.

# అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్లను పట్టుకున్న కరీంనగర్ రూరల్ పోలీసులు



**కరీంనగర్ రూరల్, అక్టోబర్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న క్రమంలో బొమ్మకల్ లారీ అసోసియేషన్ చౌరస్తా వద్ద మానేరు నది నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను కరీంనగర్ రూరల్ పోలీసులు పట్టుకున్నారు. ట్రాక్టర్లు చేగుర్తి గ్రామానికి చెందిన చామనపల్లి బాబు, సిద్ధ రమేష్ ఆధ్వర్యంలో కుర్ర రాజేశం ఆదేశాల మేరకు నడిపిస్తున్నట్లు గుర్తించారు. నిందితులపై కేసు నమోదు చేసి, కోర్టుకు తరలించినట్లు రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు. గతంలో అక్రమ రవాణా చేసినవారు మళ్లీ పట్టుబడితే ట్రాక్టర్లు సీజ్ చేసి కోర్టులో డిపాజిట్ చేస్తామని, పిడి యాక్ట్ కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ తరపున శక్తి అభియాన్ బృందం ఘనంగా ప్రచారం...

**జూబ్లీహిల్స్, అక్టోబర్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా శక్తి అభియాన్ బృందం విశేషంగా ప్రచారం నిర్వహించింది. హైదరాబాద్ కోఆర్డినేటర్ మెర్సీ ప్రియాంక ఆధ్వర్యంలో, జూబ్లీహిల్స్ కోఆర్డినేటర్లు రాచెల్ మెథారి, శ్రీవిద్య, ఆగ్నెస్ రీవ్స్ చురుకుగా పాల్గొని, కాంగ్రెస్ పార్టీ విజయానికి తమ వంతు కృషిని సమర్పించారు.

# శ్రీవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న సుడా చైర్మన్

**కరీంనగర్, అక్టోబర్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఈ రోజు ఉదయం తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామివారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆయనతో పాటు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి దంపతులు, హుజురాబాద్ కాంగ్రెస్ నాయకుడు దొంత రమేష్ కూడా శ్రీవారి సేవలో పాల్గొన్నారు.



# నాణ్యమైన విద్య, పోషకాహారం ప్రభుత్వ లక్ష్యం- బండి సంజయ్

పోషణ మాసం ముగింపు వేడుకల్లో కేంద్ర మంత్రి



**కరీంనగర్, అక్టోబర్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

కరీంనగర్ కళాభారతిలో పోషణ మాసం ముగింపు వేడుకలు సోమవారం నిర్వహించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ముఖ్య అతిథిగా పాల్గొని, నాణ్యమైన విద్య, పోషకాహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. చిన్నారుల ఆరోగ్యం, అభివృద్ధికి తల్లిదండ్రులు ఆహారపు అలవాట్లలో మార్పులు తీసుకురావాలని సూచించారు.జిల్లాలో 52,000 మంది లబ్ధి పొందారని, కేంద్రం రూ.21 వేల కోట్లు చిన్నారుల సంక్షేమానికి కేటాయించిందని వివరించారు. డ్రగ్స్ బానిసలవుతున్న యువతపై తల్లిదండ్రులు గమనించాలని, నషాముక్త్ భారత్ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు.పదో తరగతి విద్యార్థులకు 20 వేల సైకిళ్లు పంపిణీ చేశామని, ఆయుష్మాన్ భారత్ ద్వారా రూ.5 లక్షల వరకు వైద్యం అందుతోందని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి ఎంపీ ల్యాడ్స్ నిధులు అందిస్తానని ప్రకటించారు.అదనపు కలెక్టర్ అశ్విని, కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, సంక్షేమ అధికారి సరస్వతి తదితరులు పోషకాహారం, ఆరోగ్యంపై అవగాహన కల్పించే కార్యక్రమాలను వివరించారు. వంటల పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు.

## మహిళా అధికారులపై అవమానకర ప్రవర్తనపై విచారణ జరపాలి - బండి సంజయ్

-రౌడీషీటర్లపై ఉక్కుపాదం మోపాలని డిమాండ్




**కరీంనగర్, అక్టోబర్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

రాష్ట్ర కేబినెట్‌లోని కొందరు మంత్రులు మహిళా అధికారులను ఇంటికి పిలిపించుకుని అవమానిస్తున్నారన్న ఆరోపణలపై తక్షణమే ముఖ్యమంత్రి విచారణ జరిపించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. బాధ్యులైన మంత్రులను బర్తరఫ్ చేయాలని కోరారు.కరీంనగర్‌లో జరిగిన "సర్దార్‌ఏ150 ఐక్యతా మార్చ్" పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని, రౌడీషీటర్లు పోలీసులపై హత్యాయత్నాలకు పాల్పడుతున్నా ప్రభుత్వం మౌనంగా ఉందని విమర్శించారు. ఎంఐఎం ఓట్ల కోసం కాంగ్రెస్ పార్టీ దిగజారిందని, మహిళలకు ఇచ్చిన హామీలను కూడా గాలికొదిలేసిందని ఆరోపించారు.యూపీ తరహాలో రౌడీషీటర్లపై ఉక్కుపాదం మోపాలని, బెయిల్ వచ్చినా బయటకు రాకుండా ఉండేలా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సర్దార్ వల్లభాయిపటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని అక్టోబర్ 31 నుండి నవంబర్ 25 వరకు దేశవ్యాప్తంగా ఐక్యతా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణ విముక్తికి పటేల్ చేసిన కృషిని యువతకు తెలియజేయాలని పిలుపునిచ్చారు.

# గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు

జిల్లా పశువైద్యాధికారి జ్ఞాన శేఖర్ నేతృత్వంలో కార్యక్రమం




**వెల్దండ, అక్టోబర్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

వెల్దండ మండలంలోని పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసే కార్యక్రమాన్ని జిల్లా పశువైద్యాధికారి జ్ఞాన శేఖర్ సోమవారం ప్రారంభించారు. కర్రెవానిపల్లి గ్రామంలో క్షేత్రస్థాయిలో సందర్శించి, రైతులతో ముఖాముఖి మాట్లాడారు.గాలికుంటు వ్యాధి తీవ్రతను వివరించి, టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ శ్యాంసుందర్, సిబ్బంది నరసింహ, శ్రీను, తిరుపతయ్య, గోపాలమిత్రులు, రైతులు గోసుల సాయన్న, విజయేందర్ రెడ్డి, మోహన్ రెడ్డి, తారా సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# మద్దిమడుగులో సెల్ టవర్ కి భూమిపూజ

ఎన్నికల హామీని నెరవేర్చిన ఎమ్మెల్యే వంశీకృష్ణ





**అమ్రాబాద్, అక్టోబర్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

పదర మండలంలోని మద్దిమడుగు గ్రామంలో సెల్ ఫోన్ టవర్ నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమాన్ని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సోమవారం నిర్వహించారు. నల్లమల ప్రాంతంలోని ప్రసిద్ధ మద్దిమడుగు ఆంజనేయ స్వామి దేవస్థానాన్ని దర్శించుకున్న అనంతరం టవర్ పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గతంలో పలువురు ప్రజాప్రతినిధులు హామీ ఇచ్చి మర్చిపోయిన సెల్ టవర్ కలను నెరవేర్చుతున్నామని, త్వరలోనే మద్దిమడుగులో ఫోన్ సిగ్నల్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ రాములు, రాంబాబు, ఎడ్ల ఆనంద్, హరి నారాయణ, రామయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వటవర్లపల్లిలో బీజేపీ బూత్ కమిటీ ఎన్నిక




**అమ్రాబాద్, అక్టోబర్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

అమ్రాబాద్ మండలం వటవర్లపల్లి గ్రామంలో బీజేపీ బూత్ కమిటీ ఎన్నికలు నిర్వహించగా, పొలం నిరంజన్ 226 బూత్‌కు అధ్యక్షుడిగా ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా మండల ఎన్నికల ఇంచార్జ్ బల్మూరి జానకి ముఖ్య అతిథిగా పాల్గొని, బీజేపీని గ్రామ స్థాయిలో బలపరిచి అచ్చంపేట నియోజకవర్గంలో పార్టీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మహేష్ యాదవ్, బండ బాలరాజ్, రంగినేని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ప్రచారంలో పాల్గొన్న కల్వకుర్తి కాంగ్రెస్ నేతలు

-నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని అభిప్రాయం



**జూబ్లీహిల్స్, అక్టోబర్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్‌కు మద్దతుగా కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ నేతలు యూసుఫ్‌గూడ కాలనీలలో సోమవారం ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశానుసారం, పట్టణ అధ్యక్షుడు సిమ్మేల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులే నవీన్ యాదవ్ గెలుపుకు బలమవుతాయని, మెజార్టీపై ఉత్కంఠ నెలకొందని నేతలు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో కుడుముల చంద్రకాంత్ రెడ్డి, రవీందర్ రావు, మైసిగండి శ్రీనివాస్ గౌడ్, మంగలి రాములు, బాబులు తులసిరామ్, యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి

మేడిపల్లి ర్యాలీలో సీఐ సత్యనారాయణ

**యాచారం, అక్టోబర్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

పోలీస్ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ సీఐ సత్యనారాయణ అన్నారు. అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఆయన ఆధ్వర్యంలో మేడిపల్లిలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సీజెపై దాడికి నిరసనగా నవంబర్ 1న ఛలో హైదరాబాద్

-కాటారం మండలంలో ఎమ్మార్పీఎస్ సమావేశం



**కాటారం, అక్టోబర్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్‌పై జరిగిన దాడికి నిరసనగా నవంబర్ 1న హైదరాబాద్‌లో దళితుల ఆత్మగౌరవ మహా ర్యాలీని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి మడిపల్లి శ్యాంబాబు మాదిగ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా కాటారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి అనుబంధ సంఘాల అత్యవసర మండల కమిటీ సమావేశం జరిగింది. మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో, గవాయ్ ఫోటో మాస్కులు, నిరసన ఫ్లకార్డులతో పెద్దఎత్తున ప్రజాస్వామిక వాదులు ఛలో హైదరాబాద్ కార్యక్రమంలో పాల్గొనాలని నిర్ణయించారు. కార్యక్రమంలో నోముల శ్రీనివాస్ మాదిగ, దోర్నాల రాజేందర్ మాదిగ, మంద కిరణ్ మాదిగ, మంద తిరుపతి మాదిగ, పంగ చందు మాదిగ, సడవలి సాంబయ్య, తిప్పనపల్లి సాంబయ్య, కొమ్మాల సారంగపాణి, మొలుగూరి సంపత్, నాంసాని భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా మద్యం దుకాణాల లక్కీడ్రా నిర్వహణ




**కరీంనగర్, అక్టోబర్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

2025 -2027 సంవత్సరానికి గాను మద్యం దుకాణాల టెండర్ లక్కీ డ్రా ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో డ్రా కార్యక్రమం ఆమె ఆధ్వర్యంలో జరిగింది.జిల్లాలో మొత్తం 94 మద్యం దుకాణాలకు గీత కార్మికులకు 17, ఎస్సీలకు 9 రిజర్వేషన్ కేటాయించారు. సెప్టెంబర్ 26న నోటిఫికేషన్ విడుదల చేసి, అక్టోబర్ 23 వరకు 2,730 దరఖాస్తులు స్వీకరించారు. డిసెంబర్ 1 నుంచి నూతన లైసెన్సులతో దుకాణాలు ప్రారంభం కానున్నాయి.కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అధికారి వి. శ్రీనివాస రావు, ఎక్సైజ్ సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కళాశాల రైతులకు ధాన్యం కేంద్రం

రామగుండం అభివృద్ధిలో ముందంజ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**పాలకుర్తి, అక్టోబర్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

గోదావరిఖనిలో ఆధునిక సదుపాయాలతో ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణానికి ప్రతిపాదిత స్థలాన్ని సోమవారం పరిశీలించిన రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్, విద్యార్థుల కోసం త్వరితగతిన నిర్మాణం చేపడతామని తెలిపారు. గత రెండేళ్లలో 800 కోట్ల అభివృద్ధి నిధులు మంజూరైయ్యాయని, మెడికల్, నర్సింగ్ కళాశాలలతో రామగుండంను మెడికల్ హబ్‌గా అభివృద్ధి చేస్తామని చెప్పారు.పాలకుర్తి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సతీమణి మనాలి ఠాకూర్‌తో కలిసి ప్రారంభించారు. రైతులకు మద్దతు ధర అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. మహిళా రైతులు వ్యవసాయ ఆధారిత వ్యాపారాలు అభివృద్ధి చేసుకోవాలని మనాలి ఠాకూర్ సూచించారు.

# గంగాధర మండలం జడ్పీ హైస్కూల్లో దారుణం

బాలికల బాత్రూంలో కెమెరాలు



**గంగాధర, అక్టోబర్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

కురిక్యాల జడ్పీ హైస్కూల్లో బాలికల బాత్రూంలో గోప్యంగా కెమెరాలు అమర్చిన ఘటన తీవ్ర కలకలం రేపింది. అనుమానాస్పద పరికరాన్ని గుర్తించిన విద్యార్థినులు తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వగా, వారు పాఠశాల వద్ద ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితుడిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు ఘటనపై విచారణ ప్రారంభించారు.

# ఈ నెల 30 న రాష్ట్ర వ్యాప్త విద్య సంస్థల బంద్ ను విజయవంతం చేయండి

## -బిఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు బుడిగ వెంకటేష్.

**దేవరకొండ అక్టోబర్ 27. (నీలగిరి ఎక్స్ ప్రెస్ ).**
దేవరకొండ పట్టణ కేంద్రంలోని భవిత డిగ్రీ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ సభ్యత్వం కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ.. పేద విద్యార్థుల జీవితాలతో చేలగటమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులకు నెరవేర్చలేని హామీలను ఇచ్చి గద్దనెక్కారు అన్నారు.. గత మూడు సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రంలో 8,150 కోట్ల దాకా స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్లో ఉన్నవి అన్నారు. ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో చదివే విద్యార్థులకు సర్టిఫికెట్స్ తీసుకుందామంటే ప్రభుత్వం నుండి డబ్బులు రాలేదని విద్యా సంస్థల యజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదన్నారు గత నెల రోజుల క్రితం తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రైవేటు డిగ్రీ కళాశాలలు పిజి కళాశాలలు ఇంజనీరింగ్ కళాశాలలు రాష్ట్రంలో బందుకు పిలుపునిస్తే రాష్ట్ర ప్రభుత్వం వారితో చర్చలు జరిపి ,1200 కోట్ల రూపాయలను రెండు దఫాలుగా విడుదల చేస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా విడుదల చేయకుండా మోసం చేసిందన్నారు.




తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్య రంగ సమస్యల పై అలాగే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ను మరియు ఫీజు రియంబర్స్మెంట్ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రైవేటు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు పీజీ కళాశాలలు మరియు ఇంజనీరింగ్ కళాశాలలు యూనివర్సిటీలు బందుకు పిలుపునివ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు .ఈ బందులో విద్యార్థులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ముత్యాల రామలింగం గుండాల మల్లేష్,రసమళ్ళ సింహాద్రి, వరుణ్ తేజ్, ఆంజనేయులు,మనోహర్ తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య సూచన**



**మంచిర్యాల, అక్టోబర్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య సూచించారు. సోమవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయ భవనంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. హమాలివాడ, సూర్యనగర్ కాలనీల్లో నీటి సమస్య, భూముల పట్టా మార్పు, సర్వే, వృద్ధాప్య పింఛన్, ఇందిరమ్మ ఇల్లు, సేంద్రీయ ఉత్పత్తుల అవుట్‌లెట్‌కు స్థలం కేటాయింపు, కుటుంబ వివాదాలపై పలు దరఖాస్తులు అందాయి. ప్రతి అర్జీపై సమగ్రంగా స్పందించి, తగిన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దేవరకొండ పోలీస్ స్టేషన్ 125 ఏళ్ల వేడుకలు

**-విద్యార్థులకు ఓపెన్ హౌస్**
**-పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా కార్యక్రమం.**




**దేవరకొండ అక్టోబర్ 27.(నీలగిరి ఎక్స్ ప్రెస్).**
దేవరకొండ పోలీస్ స్టేషన్ 125 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం పాఠశాల విద్యార్థులకు ప్రత్యేకంగా ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఎస్పీ మౌనిక హాజరయ్యారు. ఓపెన్ హౌస్ సందర్భంగా పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులకు పోలీస్ స్టేషన్ పనితీరు, వివిధ విభాగాలు, ఆయుధాలు, సాంకేతిక పరికరాల గురించి వివరించారు. విద్యార్థులకు పోలీస్ స్టేషన్లోని రిసెప్షన్, లాకప్, రికార్డు రూమ్, ఆయుధాగారం వంటి ముఖ్యమైన విభాగాలను చూపించారు. పోలీస్ అధికారులు తమ విధులు, బాధ్యతలను గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఏఎస్పీ మౌనిక మాట్లాడుతూ, విద్యార్థులకు పోలీస్ వ్యవస్థపై అవగాహన కల్పించడం, పోలీసులకు–ప్రజలకు మధ్య సత్సంబంధాలు పెంపొందించడంలో ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమాలు ఎంతో ఉపకరిస్తాయని తెలిపారు. ప్రజల రక్షణలో పోలీసుల పాత్రను, ముఖ్యంగా అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలని కోరారు. విద్యార్థులు ఉత్సాహంగా వివిధ విభాగాలను సందర్శించి, తమ సందేహాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు పలు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా మాజీ కార్పొరేటర్ మామిడి లక్ష్మీబాయి

## నరసింగరావు ల కుమారుడు మామిడి అరవింద్ వివాహం...





**హాజరైన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బిజెపి అధ్యక్షుడు, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు ఇతర ప్రముఖులు...**



**ఫిలింనగర్, అక్టోబర్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
జూబ్లీహిల్స్ మాజీ కార్పొరేటర్ మామిడి లక్ష్మి భాయ్, ఫిలింనగర్ 18 బస్తీల సంక్షేమ సంఘాల అధ్యక్షుడు మామిడి నర్సింగరావు దంపతుల తనయుడు మామిడి అరవింద్ - దివ్యల వివాహ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ వివాహ మహోత్సవ కార్యక్రమానికి స్థానిక ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, కేంద్ర మంత్రి జీ.కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రి వివేక్ వెంకట్ స్వామి, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎన్.రామచందర్రావు, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తదితర ప్రముఖులు వివాహ మహోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు.

# సమాజంలో పోలీస్ పాత్ర చాలా కీలకమైంది ఎస్ఐ :వి శంకర్



**తిప్పర్తి అక్టోబర్ 27 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తిప్పర్తి మండల కేంద్రంలో ని మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాలలో తిప్పర్తి సబ్ ఇన్స్పెక్టర్ వి.శంకర్ సోమవారం సమాజంలో పోలీస్ పాత్ర అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ సమాజంలో పోలీసుల పాత్ర శాంతిభద్రతల పరిరక్షణ, నేర నివారణ, దర్యాప్తు, చట్టాల అమలు వంటి కీలకమైన బాధ్యతలను కలిగి ఉంటుందని వారు ప్రజల భద్రత, ఆరోగ్యం మరియు ఆస్తులను కాపాడటంలో ముఖ్య పాత్ర పోషిస్తారనీ,పోలీసుల విధులు శాంతిభద్రతల పరిరక్షణ సమాజంలో శాంతి, సామరస్యాలను కాపాడటం పోలీసుల ప్రాథమిక విధి చట్టాల అమలు ,చట్టాలను అమలు చేయడం, నేరాలను అరికట్టడం పోలీసుల బాధ్యత నేరాలను దర్యాప్తు చేసి, నేరస్థులను పట్టుకోవడం ద్వారా న్యాయం జరిగేలా చూస్తారు.ప్రజల రక్షణ పౌరుల భద్రత, ఆరోగ్యం, ఆస్తిపాస్తుల రక్షణకు పోలీసులు కృషి చేస్తారని తెలిపారు. ప్రిన్సిపాల్ ఏ అపర్ణ మాట్లాడుతూ విద్యార్థులకు సమాజంలో పోలీసు పాత్ర అనే అంశం పై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ఎన్ శివ, కె కె.తేజస్వీ,జె. పతిక్ష, కే శ్రీజ ఎంతో చక్కగా వివరించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఏం సతీష్, ఎస్ రామ్ రెడ్డి, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బోరబండలో ఊపందుకున్న ప్రచారం పాల్గొన్న మాజీ ఎంపీ హనుమంతరావు, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి...



**బోరబండ, అక్టోబర్ 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
జూబ్లీహిల్స్ నియోజకవర్గం బోరబండ డివిజన్ సైట్-3 మరియు బాబా శైలని నగర్ లో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యుడు హనుమంతరావు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ పాల్గొన్నారు. ఇంటింటికీ చేరుకుని ప్రజలతో ఆత్మీయంగా మాట్లాడిన యశస్విని రెడ్డి మరియు నవీన్ యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు.మహిళా సంక్షేమ పథకాలు, ఉచిత విద్యుత్, యువతకు ఉద్యోగ అవకాశాలు వంటి వాటిని ప్రజలకు వివరించారు. ప్రజల ఆశీర్వాదంతో ఈసారి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గారిని భారీ మెజారిటీతో గెలిపించి, అభివృద్ధి మరియు సేవల పథం కొనసాగించేందుకు అందరూ కలిసి కృషి చేయాలని కోరారు.ఇంటింటి ప్రచారంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు మరియు యువత భారీగా పాల్గొన్నారు.

# బోనకుర్తి సాయికృష్ణకు బీసీ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పదవి

**-కరీంనగర్‌లో నియామక పత్రం అందజేత**



**కరీంనగర్, అక్టోబర్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ రాష్ట్ర బీసీ కులాల ఫెడరేషన్ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు దుర్గారావు మాట్లాడుతూ, కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ సందర్భంగా ప్రతి బీసీ కో-ఆపరేటివ్ సొసైటీకి 10 లక్షల సబ్సిడీ హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలులో, ఎస్సీల మాదిరిగా ఏ, బీ, సీ, డీ గ్రూపులుగా విభజించి ప్రభుత్వ ఉద్యోగాల్లోనూ, రాజకీయ పార్టీల్లోనూ సీట్లు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీర్తి యుగంధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొని, కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బోనకుర్తి సాయికృష్ణను నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు సహకరించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజావాణిలో 168 దరఖాస్తులు స్వీకరణ

**సత్వర పరిష్కారానికి అధికారులకు సూచన - కలెక్టర్ హైమావతి**



**సిద్ధిపేట, అక్టోబర్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్‌తో కలిసి ప్రజల ఆర్జీలను స్వీకరించారు. ప్రజలు నమ్మకంతో వచ్చే ఈ దరఖాస్తులను సంబంధిత శాఖలు క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మొత్తం 168 దరఖాస్తులు అందినట్లు తెలిపారు.కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నరసింహకుంట అలుగు ఎత్తు తగ్గించాలి

ప్రజల భద్రతకు ముప్పుగా మారిన నీటి మునక - కుండే వెంకటేష్



**శంషాబాద్, అక్టోబర్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని పెద్దగోల్కొండ పరిధిలో గల నరసింహకుంట వద్ద అలుగు ఎత్తు పెంచడంతో వర్షాకాలంలో నీరు నిల్వవుతూ ఔటర్ రింగ్ రోడ్ ఎగ్జిట్ నంబర్ 15 వద్ద మునక సమస్య తీవ్రంగా ఏర్పడుతోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. సాధారణ వర్షాలకు కూడా కుంట నిండిపోవడంతో రహదారిపై వరదనీరు నిలిచి వాహనదారులు, పాదచారులు నరకయాతన అనుభవిస్తున్నారని పేర్కొన్నారు.అలుగు ఎత్తును పూర్వస్థితికి తగ్గించి, నీరు సాఫీగా బయటకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని హెచ్ఎండిఏ కమిషనర్ రంగనాథ్‌కు మహేశ్వరం బీజేపీ మండల అధ్యక్షుడు టి. యాదేశ్, రాష్ట్ర యువమోర్చా నాయకుడు మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్ కలిసి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో బీజేపీ మండల కార్యదర్శి బొమ్మ దేవేందర్, మహేందర్ బాబు, చిన్నగోల్కొండ అనంత, వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రవి, పెద్దగోల్కొండ గ్రామస్థులు పాల్గొన్నారు.

# మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యంతో యువకుడి మృతి

-హుజురాబాద్‌లో విషాదం



**హుజురాబాద్, అక్టోబర్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జమ్మికుంట ప్రధాన రహదారిలో మున్సిపల్ ట్రాక్టర్‌ను ఎలాంటి హెచ్చరికలు లేకుండా నడిరోడ్డుపై నిలిపిన కారణంగా, ద్విచక్ర వాహనదారుడు ఢీకొని మృతి చెందిన ఘటన తీవ్ర ఆవేదన కలిగించింది. కాకతీయ కాలనీకి చెందిన వేముల అక్షయ్ సాయి (18) అనే యువకుడు, ట్రాలీ ఆటోను ఓవర్టేక్ చేస్తూ ట్రాక్టర్‌ను గమనించక ఢీకొని తీవ్ర గాయాలతో ఆసుపత్రికి తరలించేలోపే మృత్యువాత పడ్డాడు. అక్షయ్ సాయి కరీంనగర్ వాగేశ్వరి కళాశాలలో బీఎస్సీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. చదువుతో పాటు పెట్రోల్ బంకులో పనిచేస్తూ ఇటీవలే పల్సర్ బైక్ కొనుగోలు చేశాడు. కుటుంబంలో చిన్నవాడైన అతని మృతితో తీవ్ర విషాదం నెలకొంది. ట్రాక్టర్ వద్ద హెచ్చరిక బోర్డులు లేకపోవడం వల్లే ప్రమాదం జరిగిందని కుటుంబ సభ్యులు, మిత్రులు మున్సిపల్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బల్దియా అధికారులు బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# విద్యార్థులకు పూర్తి స్థాయిలో సదుపాయాలు

-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, అక్టోబర్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీరు వంటి సదుపాయాలు పూర్తిస్థాయిలో కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం రాజీవ్ నగర్‌లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులు, వంటశాల, మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన చేయాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

# లక్కీడ్రా ద్వారా మద్యం దుకాణాల కేటాయింపు

-పారదర్శకంగా నిర్వహించిన ప్రక్రియ

**మంచిర్యాల, అక్టోబర్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నూతన మద్యం పాలసీ ప్రకారం లక్కీ డ్రా పద్ధతిన మద్యం దుకాణాలు కేటాయించామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం నస్పూర్ మండలం శ్రీరాంపూర్‌లోని పి.వి.ఆర్. గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్, ఆబ్కారీ శాఖ అధికారి నందగోపాల్, ఎ.సి.పి. ప్రకాష్ పాల్గొన్నారు. జిల్లాలో 1,712 దరఖాస్తులు అందగా, 73 దుకాణాలకు లక్కీ డ్రా ద్వారా కేటాయింపు జరిగింది. టోకెన్లను అందరికీ చూపిస్తూ, ఫొటో, వీడియో చిత్రీకరణతో పారదర్శకంగా ప్రక్రియ నిర్వహించామని తెలిపారు. లైసెన్స్ ఫీజు చెల్లించేందుకు వేదిక వద్దే కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

# రైతు నెత్తిన హై టెన్షన్..

- విద్యుత్ టవర్ల అలైన్ మెంట్ మార్చాలని కొనసాగుతున్న రైతుల ఆందోళనలు
- కడ్తాల్ మండలంలో పనులు అడ్డుకున్న రైతులు
- బీదర్ నుంచి రంగారెడ్డి జిల్లా మీరాఖాన్ పేట్ వరకు 190 కిలో మీటర్ల ట్రాన్స్‌మిషన్ లైన్
- టవర్ల ఏర్పాటుకు భూములు ఇచ్చేది లేదంటున్న కడ్తాల్ మండల రైతులు





**కడ్తాల్, అక్టోబర్ 27 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ ) :** కర్ణాటక రాష్ట్రం బీదర్‌లో ఏర్పాటు చేసిన భారీ సోలార్ పవర్‌ప్లాంట్ నుంచి విద్యుత్ కొనుగోలుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఆ మేరకు బీదర్ నుంచి రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేటలోని 765కేవీ పవర్ గ్రిడ్ అనుసంధానానికి 190 కిలోమీటర్ల భారీ ట్రాన్స్‌మిషన్ లైన్‌కు నిర్ణయిచింది. సంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాల్లోని 20 మండలాలు, 315 గ్రామాల మీదుగా లైన్ వేయనున్నారు. ఇందుకు బీదర్ పవర్ గ్రిడ్ కార్పొరేషన్ బహిరంగ ప్రకటనా జారీ చేసింది. లైన్ల నిర్మాణ కాంట్రాక్ట్ ఎల్అండ్‌టీ దక్కించుకుంది. సదరు సంస్థ భూముల ప్రస్తుత ధరలు, రైతుల అభిప్రాయాన్ని లెక్కలోకే తీసుకోకుండా ఏకపక్షంగా పరిహారాన్ని నిర్ధారించి టవర్లు ఏర్పాటు చేస్తోంది. ఇతర జిల్లాలతో పోలిస్తే రంగారెడ్డి జిల్లాలో భూముల ధరలు ఎక్కువ. స్థానిక మార్కెట్ విలువను పరిగణలోకి తీసుకోకుండా అన్ని జిల్లాలకూ ఒకే రీతిన చెల్లింపులు చేస్తుండడంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఆశించిన పరిహారం రాక, భవిష్యత్తులో మార్కెట్ ధరకు అనుగుణంగా ఆయా భూములను అమ్ముకోలేక రైతులు నష్టపోయే పరిస్థితి తలెత్తోందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే చేవెళ్ల, షాద్ నగర్, కల్వకుర్తి నియోజకవర్గాల్లోని ఆయా మండలాల్లో అన్నదాతలు ఆందోళనలు చేపట్టారు. కడ్తాల్ మండల కేంద్రంలో ఇటీవల రైతులు దీక్షలు చేపట్టిన ఫలితం లేదు. తప్పుడు అలైన్ మెంట్ చేసి బడా వ్యాపారుల భూములను కాపాడుతూ పేద రైతుల భూములు లాక్కుంటున్నారని రైతులు ఆరోపణలు చేస్తున్నారు. తమ ప్రాణాలు పోయినా సరే విద్యుత్ టవర్లను ఏర్పాటు చేయనియమని కడ్తాల్ మండల రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్న పరిస్థితి. సోమవారం కడ్తాల్ మండలంలో విద్యుత్ టవర్ల నిర్మాణం పనులు రైతులు అడ్డుకున్నారు. తమ భూములు ఇచ్చేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కొమురం భీమ్ వర్ధంతి వేడుకలు

-డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గ్రంథాలయంలో వేడుకలు.



**దేవరకొండ అక్టోబర్ 27. (నీలగిరి ఎక్స్ ప్రెస్ ).** తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు ఎర్ర ఆంజనేయులు మరియు నియోజకవర్గ సెక్రటరీ సుక్క ముత్తయ్య ఆధ్వర్యంలో కొమురం భీమ్ వర్ధంతి వేడుకలను నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడవి బిడ్డల హక్కుల కోసం ఆయుధం పట్టిన ఆదివాసి వీరుడు ఎందరో వీరులకు స్ఫూర్తిగా మాన్యం బిడ్డ కొమరం భీమ్ తెలంగాణ నుండి మాన్యం పులి ఆదివాసి బెబ్బులి కొమరం భీమ్ తమ జాతి కోసం పోరాటం చేయాలని యావత్ భారత దేశంలో ఉన్నటువంటి ఆదివాసీలు చెప్పుకునేటటువంటి బిడ్డ కొముర౦ భీమ్ అని కొంతమంది జననం చరిత్ర అయితే మరికొంత మంది మరణం చరిత్ర అయితది కొమరం భీమ్ వారి మరణం లోని ఆదివాసీలకు పర్మినెంట్గా సాధించి పెట్టినటువంటి హక్కులు అనేకం ఉన్నాయి మా వానంటే నవరాజ్ మా గూడెంలో మా రాజ్యమే ఉండాలని నినాదాన్ని జల్ జంగల్ జమీన్ నీటి మీద భూమి మీద అడవి మీద ఆదివాసీలకే హక్కులు ఉండాలని ఆయన సాయుధ పోరాటం చేసినారు అనేక మందిని సిద్ధం చేసి నిజాం ప్రభుత్వాన్ని తలలు ఉంచి కచ్చితంగా దర్బార్ నిర్వహించే ఆదివాసీలో చెప్పుకోవడానికి ప్రభుత్వాలు వినడానికి ఒక దర్శనం చేసినారు ఆ తర్వాత ప్రజాస్వామ్య యుతంగా ప్రభుత్వాలు వచ్చిన తరువాత కూడా ఇప్పటికీ కొమరం భీమ్ ని గర్వనార్ధం దర్బార్ నిర్వహించడం అంటే వారి గొప్పతనం తప్ప ఇంకొకటి కాదు ఆదివాసీల ఆత్మగౌరవానికి నిలువెత్తు రూపం గిరిజనుల ఆరాధ్య దైవం అడవి బిడ్డల హక్కుల కోసం పోరాటం చేసి ప్రాణాలు అర్పించిన పోరు కెరటం అని వారు అన్నారు.

# విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించిన ఓపెన్ హౌజ్

కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫ్లాగ్ డే సందర్భంగా కార్యక్రమం



**కరీంనగర్, అక్టోబర్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) సందర్భంగా సోమవారం కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌజ్ కార్యక్రమం నిర్వహించారు. వివిధ పాఠశాలల విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసి, పోలీస్ విధులు, చట్టాలు, భద్రతా వ్యవస్థపై అవగాహన కల్పించారు.షీ టీమ్స్, భరోసా కేంద్రాల సేవలు, రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు, స్పీడ్ లేజర్ గన్‌ల వినియోగం, సైబర్ నేరాల తీరుపై విద్యార్థులకు వివరించారు. సైబర్ నేరాలు జరగగానే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలని, అనుమానిత నంబర్ల నుంచి కాల్స్ వస్తే అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, పోలీస్ వ్యవస్థపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఓపెన్ హౌజ్ కార్యక్రమం చేపట్టామని, సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో సైబర్ క్రైమ్ బృందం, ఎస్ఐ నరేష్ కుమార్, మహిళా–పురుష సిబ్బంది పాల్గొన్నారు.

# అర్బన్ బ్యాంక్ అభివృద్ధికి మా ప్యానెల్‌నే గెలిపించండి

-వ్యాపారులకు అండగా ఉంటాం
వెలిచాల రాజేందర్ రావు



**కరీంనగర్, అక్టోబర్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అర్బన్ బ్యాంక్ నిర్వహణలో వ్యాపారుల పాత్ర కీలకమని, ఖాతాదారులకు సంపూర్ణ భద్రత, నీతిమంతమైన సేవలు అందించేందుకు తమ ప్యానెల్ అంకితభావంతో పనిచేస్తుందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం టవర్ సర్కిల్, ప్రకాశం గంజి శాస్త్రి రోడ్ ప్రాంతాల్లో అర్బన్ బ్యాంక్ ప్యానెల్ అభ్యర్థులతో కలిసి ప్రచారం నిర్వహించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆశీస్సులతో ముందుకు వచ్చామని తెలిపారు. అన్ని వర్గాలకు పెద్దపీట వేసిన తమ ప్యానెల్ అభ్యర్థులు నిజాయితీ, సామాజిక సేవతో ముందుంటారని పేర్కొన్నారు. అర్బన్ బ్యాంక్‌ను రాజకీయ ప్రమేయం లేకుండా అభివృద్ధి బాటలో నడిపిస్తామని, గతంలో వచ్చిన ఆరోపణలు మళ్లీ పునరావృతం కాకుండా సేవలందిస్తామని హామీ ఇచ్చారు. వ్యాపారులు, వాణిజ్య ప్రతినిధులు తమ ప్యానెల్‌ను మెజార్టీతో గెలిపించాలని కోరారు. గతంలో పనిచేసినవారే మళ్లీ ఓట్లు అడుగుతున్నారని, మరోసారి మోసపోవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్యానెల్ అభ్యర్థులు మూల వెంకట రవీందర్ రెడ్డి, ఇ. లక్ష్మణ్ రాజు, అనురాసు కుమార్, వజీర్ అహ్మద్, ఉయ్యాల ఆనందం, చిందం శ్రీనివాస్, నార్ల శ్రీనివాస్, మన్నె అనంత రాజు, మునిపల్లి ఫణిత్, దామెర శ్రీలత రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మహిళా ఉపాధ్యాయురాలిపై దాడికి నిరసన

### నల్ల బ్యాడ్జీలతో ఎస్‌జీటీయూ నిరసన కార్యక్రమం




**కరీంనగర్, అక్టోబర్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వనపర్తి జిల్లా రేవల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల మహిళా ప్రధానోపాధ్యాయురాలిపై పోలీస్ కానిస్టేబుల్ దాడికి నిరసనగా, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండించిన ఎస్‌జీటీయూ రాష్ట్ర అధ్యక్షులు కరివేద మహిపాల్ రెడ్డి, బాధ్యులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఊకంటి విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ, మహిళా ఉపాధ్యాయుల భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# కరీంనగర్‌లో సీసీఎస్ పోలీస్‌స్టేషన్ నూతన కార్యాలయ ప్రారంభం

### సీపీ గౌష్ ఆలం ఐపీఎస్ లాంఛనంగా ప్రారంభం




**కరీంనగర్, అక్టోబర్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్ పోలీస్ కమిషనర్ శ్రీ గౌష్ ఆలం ఐపీఎస్ సోమవారం సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్) పోలీస్‌స్టేషన్ నూతన కార్యాలయాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఇప్పటివరకు టూ టౌన్ పోలీస్‌స్టేషన్ భవనంలో పనిచేసిన సీసీఎస్ కార్యాలయాన్ని, రూరల్ ఏసీపీ కార్యాలయ కాంపౌండ్‌లో నిర్మించిన కొత్త భవనంలోకి తరలించారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమాలు నిర్వహించిన సీపీ గౌష్ ఆలం, సీసీఎస్ సిబ్బందికి మెరుగైన వాతావరణం లభించడంతో సేవల నాణ్యత మరింత మెరుగవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నేరస్థుల పట్టుకోవడంలో సీసీఎస్ పోలీస్‌స్టేషన్ సేవలు కీలకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీం రావు, ఏసీపీలు శ్రీనివాస్, వెంకటస్వామి, విజయకుమార్, యాదగిరిస్వామి, వేణుగోపాల్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ ప్రకాష్ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్లపై ధాన్యం పోసి ప్రాణహానికి కారణం కాకూడదు

### -హుస్నాబాద్ ఏసీపీ సదానందం హెచ్చరిక



**హుస్నాబాద్, అక్టోబర్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రోడ్లపై ధాన్యం ఆరబెట్టడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో, హుస్నాబాద్ ఏసీపీ సదానందం రైతులకు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. "ధాన్యం రోడ్లపై పోసి ఒకరి మరణానికి మనం కారణం కారాదు" అని హెచ్చరించారు. రాత్రి వేళల్లో వాహనదారులు స్పష్టంగా చూడలేక ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉందని తెలిపారు. జిల్లాలో ఇప్పటికే మూడు నుంచి నాలుగు ఇటువంటి సంఘటనలు నమోదయ్యాయని పేర్కొన్నారు. రోడ్డు మీద ధాన్యం పోసి ప్రమాదం జరిగితే, సంబంధిత రైతుపైనే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. "ఒకరి నిర్లక్ష్యం మరొకరి ప్రాణాన్ని బలి తీసుకోకూడదు. ప్రజల ప్రాణం అత్యంత విలువైనది" అని అన్నారు. రైతులు రోడ్లకు అడ్డంగా కాకుండా పక్కన ఉన్న సురక్షిత ప్రదేశాల్లోనే ధాన్యం, మక్కలను ఆరబెట్టాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే ప్రమాదాలు తగ్గుతాయని, బాధ్యతతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు.

# దుర్షేడ్ పాఠశాలలో దొంగతనానికి యత్నం

### -తాళం పగలగొట్టి వస్తువులు చిందరవందర

### - ఆట సామగ్రి దొంగిలింపు



**కరీంనగర్, అక్టోబర్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** దుర్షేడ్ ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి గదికి తాళం పగలగొట్టి గుర్తు తెలియని వ్యక్తులు వస్తువులను చిందరవందరగా విసిరి, ఆట సామగ్రిని దొంగిలించారు. ఉపాధ్యాయులు గమనించి ఎంఈఓ, కాంప్లెక్స్ హెచ్‌ఎం, పోలీసులకు సమాచారం ఇచ్చారు. మండల విద్యాధికారి కే. రవీందర్, హెచ్‌ఎం జానకి దేవి, కాంప్లెక్స్ హెచ్‌ఎం శ్రీనివాస్ కలిసి రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అదే సమయంలో ఉన్నత పాఠశాలలో మంచినీటి పంపులు విరగ్గొట్టిన ఘటనపై కూడా ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడే బాధ్యత అందరిపై ఉందని, ఇలాంటివి పునరావృతం అయితే కఠిన చర్యలు తీసుకుంటామని మండల విద్యాధికారి హెచ్చరించారు.

# అమరవీరుల కోసం ప్రత్యేక ప్రార్థనలు

### కరీంనగర్ వెస్లీ క్యాథడ్రల్ చర్చిలో కార్యక్రమం



**కరీంనగర్, అక్టోబర్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా సోమవారం కరీంనగర్‌లోని సీఎస్‌ఐ వెస్లీ క్యాథడ్రల్ చర్చిలో పీస్ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థన కార్యక్రమం నిర్వహించారు. నగర పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాస్టరేట్ సెక్రటరీ జీవీ సంజయ్ స్వాగతం పలికారు. చైర్మన్ పాల్ కొమ్ములు అమరవీరుల కుటుంబాల కోసం ప్రార్థనలు చేశారు. గత 15 ఏళ్లుగా ఈ చర్చిలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పీస్ కమిటీ సభ్యుడు తిమోతి జయరాజ్, జిల్లా శాంతియుత వాతావరణానికి పోలీసుల కృషిని ప్రశంసించారు. సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ, అక్టోబర్ 21న దేశవ్యాప్తంగా అమరవీరుల దినోత్సవం నిర్వహిస్తున్నామని, వారి త్యాగాల వల్లే దేశం ప్రశాంతంగా ఉందని పేర్కొన్నారు. చర్చిలో ప్రార్థనలు జరగడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు, పీస్ కమిటీ సభ్యులు, పాస్టర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజకీయ సమావేశాలపై మద్రాస్ హైకోర్టు కీలక ఆదేశాలు



**న్యూఢిల్లీ అక్టోబర్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రాజకీయ సమావేశాలు, ర్యాలీల నిర్వహణకు సంబంధించి పది రోజుల్లోగా ముసాయిదా ప్రామాణిక ఆపరేటింగ్ విధానం (ఎస్‌ఒపి) రూపొందించాలని మద్రాస్ హైకోర్టు తమిళనాడు ప్రభుత్వాన్ని ఆదేశించింది. నవంబర్11లోగా ముసాయిదా ఎస్‌ఒపిని కోర్టు ఎదుట ప్రవేశపెట్టాలని మద్రాస్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మణీంద్రమోహన్ శ్రీవాస్తవ, జస్టిస్ జి.అరుల్‌మురుగన్‌లతో కూడిన ధర్మాసనం తెలిపింది. లేని పక్షంలో రాజకీయ సమావేశాలకు పదిరోజుల ముందుగా అనుమతి తీసుకోవాలని, కనీసం మూడు రోజుల ముందుగానే పోలీసులు వాటిని పరిష్కరించాలని అడ్వకేట్ జనరల్ జె.రవీంద్రన్‌కి సూచించింది. కరూర్ ప్రమాద ఘటనకు చాలాకాలం ముందు విజరుకు చెందిన పార్టీ తమిళగ వెట్రి కజగం(టివికె) దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై ఈ మధ్యంతర ఉత్తర్వులు జారీ అయ్యాయి. తమ ప్రచారం కోసం పోలీసులు విధించిన కఠినమైన ఆంక్షల గురించి ఫిర్యాదు చేయడం, వివిధ వ్యక్తులు దాఖలు చేసే అనేక ఇతర పిటిషన్లు, రాజకీయ సమావేశాల నిర్వహణను నియంత్రించడానికి మరియు పాల్గనేవారి భద్రతను నిర్ధారించడానికి ఎస్‌ఒపి /మార్గదర్శకాలను రూపొందించాలని పట్టుబట్టాయి. ఎస్‌ఒపి రూపొందించాలని కోర్టులో అనేక పిటిషన్లు దాఖలు కావడంతో, మద్రాస్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి మొదట రాష్ట్ర ప్రభుత్వానికి కేవలం ఒక వారం మాత్రమే సమయం ఇవ్వాలని నిర్ణయించారు. అయితే, పౌరసంస్థలు, పోలీస్, ఆరోగ్యం, అగ్నిమాపక, సహాయక విభాగాలు వంటి బహుళ సంస్థలను సంప్రదించాల్సి ఉంటుందని ఎఎజి కోర్టుకు తెలిపారు. దీంతో ముసాయిదాను రూపొందించడానికి పది రోజుల సమయం ఇస్తున్నట్లు మద్రాస్ హైకోర్టు ఆదేశించింది. టివికె తరపున వాదించిన సీనియర్ న్యాయవాది వి.రాఘవాచారి మాట్లాడుతూ.. రాష్ట్ర పోలీసులను రాజకీయ ప్రచారాలకు చాలా ముందుగానే అనుమతి ఇవ్వాలని ఆదేశించాలని, ఈ లోపు సంబంధిత పార్టీలకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవడానికి తగినంత సమయం ఉంటుందని అన్నారు. సెప్టెంబర్ 27న జరగనున్న కరూర్ బహిరంగ కార్యక్రమానికి ఒకరోజు ముందు అనుమతి మంజూరైందని అన్నారు.

# అసోంకు ప్రత్యేక ఎస్‌ఐఆర్

### త్వరలో తేదీలు ప్రకటిస్తాం : ఇసి




**న్యూఢిల్లీ అక్టోబర్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అసోంలో ప్రత్యేక ఎస్‌ఐఆర్ నిర్వహిస్తామని కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్‌కుమార్ ప్రకటించారు. సోమవారం నాడిక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అస్సోంకు ప్రత్యేక సవరణ ఉత్తర్వులు జారీ చేస్తామని, ప్రత్యేక ఎస్‌ఐఆర్ తేదీని ప్రకటిస్తామని పేర్కొన్నారు. పౌరసత్వ చట్టంలోని ప్రత్యేక నిబంధన అస్సోంకు వర్తిస్తుందని అన్నారు. పౌరసత్వ చట్టం ప్రకారం అసోంలో పౌరసత్వం కోసం ప్రత్యేక నిబంధనలు ఉన్నాయని, సుప్రీంకోర్టు పర్యవేక్షణలో పౌరసత్వాన్ని తనిఖీ చేసే ప్రక్రియ పూర్తి కానుందని తెలిపారు. జూన్ 24 నాటి ఎస్‌ఐఆర్ ఆదేశం మొత్తం దేశానికి సంబంధించినదని, అటువంటి పరిస్థితుల్లో ఇది అసోంకు వర్తించదని తెలిపారు. అస్సోంకు ప్రత్యేక సవరణ ఉత్తర్వులు జారీ చేస్తామని, ప్రత్యేక ఎస్‌ఐఆర్ తేదీని ప్రకటిస్తామని పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంతో తమకు ఎలాంటి ఘర్షణ లేదని చెప్పారు. ఎస్‌ఐఆర్‌ను నిర్వహించాలన్న రాజ్యాంగ విధిని ఇసి నిర్వహిస్తోందని తెలిపారు. ఓటర్ల జాబితా తయారీ, ఎన్నికల నిర్వహణ కోసం ఎన్నికల సంఘానికి అవసరమైన సిబ్బందిని అందించడానికి రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుబడి ఉన్నాయని అన్నారు. 1951 నుంచి 2004 వరకూ ఎనిమిదిసార్లు ఎస్‌ఐఆర్ నిర్వహించామని, చివరిసారిగా 21 ఏళ్ల క్రితం 2002-2004 మధ్య చేపట్టామని తెలిపారు. ఈ క్రమంలో ఇటీవల బీహార్‌లో తొలి విడత ఎస్‌ఐఆర్ పూర్తి చేసినట్లు చెప్పారు.

# తేజస్వీ యాదవ్‌తో కలిసి రాహుల్ మరో యాత్రకు సన్నద్ధం



**న్యూఢిల్లీ అక్టోబర్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** బీహార్ అసెంబ్లీ ఎన్నికల యుద్ధానికి ప్రధాన కూటములైన ఎన్డేయే, ఇండియా బ్లాక్ తో పాటు పలు ప్రాంతీయ పార్టీలు సన్నద్ధమవుతున్నాయి. ఈక్రమంలో ఇండియా బ్లాక్ లో ప్రధాన పార్టీ కాంగ్రెస్ 40మందితో ఆ పార్టీ స్టార్ క్యాపెయినర్లను రంగంలోకి దింపిన విషయం తెలిసిందే. మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు రెండు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్ 6న మొదటి దఫాలో 121 స్థానాలకు ఎన్నికులు జరగనున్నాయి. దీంతో ఉన్న సమయాన్ని సద్వినియోగించుకోవాలని కాంగ్రెస్ భావిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం నిర్వహించడానికి కాంగ్రెస్ పకడ్బందీగా ప్లాన్ రచించింది. ఈక్రమంలోనే ఆ పార్టీ అగ్రనేతల పాటు బీహార్ ప్రతిపక్షం ఆర్జేడీతో కలిసి మరో యాత్రకు శ్రీకారం చుట్టింది. అక్టోంబర్ 29న ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ, ఆర్జేడీ అగ్రనేత తేజస్వి యాదవ్ సంయుక్తంగా ప్రచారం నిర్వహించనున్నారు. ఆ రాష్ట్రంలోని ముజఫర్‌పూర్ నియోజకవర్గం నుంచి దర్భంగా వరకు ఎలక్షన్స్ క్యాపెయిన్ చేపట్టనున్నారు. ఈసీ చేపట్టిన ఓటర్ జాబితా సవరణ ప్రక్రియను వ్యతిరేస్తూ ఇరువురు నేతలు కలిసి ఓటర్ అధికార్ యాత్ర చేపట్టిన విషయం తెలిసిందే. ఈ యాత్రకు బీహార్ వ్యాప్తంగా విశేష ఆదరణ లభించింది. ప్రతి నియోజవర్గంలో అగ్రనేతలకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఓట్ల చోరీ ఉదంతంపై బీజేపీతో పాటు కేంద్ర ఎన్నికల సంఘం భాగస్వామ్యం ఉందని, బీహారీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాహుల్ గాంధీ, తేజస్వియాదవ్ చెప్పారు. దీంతో ఇదే తరహా ఎన్నికల ప్రచారంలో భాగంగా మరో యాత్ర చేపట్టాలని కాంగ్రెస్, ఆర్జేడీ కృతనిశ్చయంతో ఉంది. అందుకు తగ్గట్లుగా సన్నాహాలు మొదలు పెట్టింది. ఈక్రమంలోనే ఈనెల 29న ఇరువురు కలిసి ముజఫర్‌పూర్ నియోజకవర్గం నుంచి దర్భంగా వరకు ఎలక్షన్స్ ప్రచారం చేపట్టనున్నారు.

# రైతు కూతురిపట్ల అసభ్యంగా ప్రవర్తించిన బీజేపీ నేత

**న్యూఢిల్లీ అక్టోబర్ 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మధ్యప్రదేశ్‌లో ఓ బీజేపీ నేత బరితెగించాడు. భూ వివాదం నేపథ్యంలో ఓ రైతును అత్యంత కిరాతకంగా హత్య చేశారు. గుణా జిల్లా గణేశ్ పుర గ్రామానికి చెందిన రైతు రామ్ స్వరూప్‌కు, స్థానిక బీజేపీ నేత మహేంద్ర నాగర్‌కు మధ్య కొంతకాలంగా భూమి విషయంలో వివాదం నడుస్తోంది. ఈ క్రమంలో మహేంద్ర నాగర్ తన అనుచరులతో కలిసి రామ్ స్వరూప్‌పై దాడికి తెగబడ్డాడు. మొదట రాడ్లతో విచక్షణారహితంగా కొట్టి, అనంతరం థార్ జీపుతో తొక్కించడంతో రామ్ స్వరూప్ తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ ఆయన మరణించారు. సాధారణంగా మహేంద్ర నాగర్ చిన్న రైతులను బెదిరించి వారి భూములను ఆక్రమించుకోవడం అలవాటుగా మార్చుకున్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. అయితే రామ్ స్వరూప్ కుటుంబం అతని బెదిరింపులకు లొంగకపోవడంతో ఈ దారుణానికి ఒడిగట్టాడని చెబుతున్నారు. ఈ దాడిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన రామ్ స్వరూప్ భార్య, ఇద్దరు పిల్లలపై కూడా దుండగులు దాడి చేశారు. ముఖ్యంగా, రామ్ స్వరూప్ 17 ఏళ్ల కుమార్తెపై మహేంద్ర నగర్ కూర్చుని అసభ్యంగా ప్రవర్తించాడని, ఆమె దుస్తులు చించివేశాడని కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ ఘటనపై బాధితురాలైన బాలిక ఓ వీడియోను విడుదల చేసింది. "నేను నాన్నను కాపాడాలని వెళ్లినప్పుడు, ఆయన నా మీద కూర్చుని, కొట్టి దుస్తులు చింపేశాడు. తుపాకులతో మమ్మల్ని బెదిరించారు" అని ఆమె కన్నీటిపర్యంతమైంది. ఈ వీడియో ప్రస్తుతం సంచలనంగా మారింది. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.